నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
సోమవారం | సెప్టెంబర్ 09, 2024 | www.navatelangana.com

చేపలు పట్టడానికి వెళ్లి యువకుడు మృతి

నవతెలంగాణ-గాంధారి



మండల కేంద్రానికి చెందిన సయ్యద్ అలీ (40) శనివారం ఉదయం 11 గంటలకు గాంధారిలోని పోచమ్మ రేవులో చేపలు పట్టడానికి వెళ్లి, అతనికి ఫిట్స్ (మూర్ఛ) రావడంతో నీళ్లలో పడి చనిపోయినాడు. ఇంటికి రాకపోయేసరికి అతని అన్న సయ్యద్ సలీం, అతని భార్య రిహానా బేగం పోచమ్మ రేవులో వెతకగా నీటిలో చనిపోయి ఉన్నాడు. మృతుని భార్య రిహానా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాదు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

ఎస్సారెస్పీలో ఒకరు గల్లంతు

నవతెలంగాణ-బాల్కొండ



శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు గోదావరి నదిలో ఆదివారం ఒకరు గల్లంతయ్యారు. మహారాష్ట్రలోని ముంబై కి చెందిన ఫెరోజ్ (28) జగిత్యాల జిల్లా కోరుట్లలో మిత్రుల వద్దకు వచ్చాడు. ఈ క్రమంలో మిత్రులతో కలిసి ఆదివారం శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు సందర్శనకు వచ్చి ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడి కొట్టుకొని పోయాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.





కొలువుదీరేందుకు తరలివెళ్తున్న గణనాథులు

కొలువుదీరిన గణనాథులు

- ప్రారంభమైన వినాయక నవరాత్రి ఉత్సవాలు
- మండపాల వద్ద ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-కంఠేశ్వర్/కామారెడ్డి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రజలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన మంటపాల్లో కొలుదీరిన బొజ్జ గణపయ్య ప్రతిమలు శనివారం తొలి పూజలందుకున్నాయి. శోభాయాత్రలు, ర్యాలీలతో వినాయకుడిని ప్రతిష్ఠించారు. పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శనివారం వినాయక విగ్రహాలను నెలకొల్పారు. ఉదయం నుంచి నగరంలో వేలాదిగా విగ్రహాలను మేళతాళాలతో ఆయా మండపాలకు తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. ఉదయం నుంచి రాత్రి వరకు విగ్రహ ప్రతిష్టా పనులు కొనసాగాయి. నగరంలోని కంఠేశ్వర్, గాజుల పేట్, శివాజీ నగర్, వినాయక్ నగర్, కుమార్‌గల్లీ, వర్ని చౌరస్తా, మున్నూరు కాపు సంఘం దుబ్బ, పోచమ్మ గల్లి, ఇలా ఒకటి రెండు కాకుండా ఒక గల్లీకి సుమారు పదుల సంఖ్యలో గణపతులను తదితర ప్రాంతాల్లో విగ్రహాలను ఏర్పాటుచేశారు. సార్వజనీక్ గణేష్ మండలి బంటు గణేష్ అధ్వర్యంలో విశేష పూజ కార్యక్రమం నిర్వహించారు.



కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పట్టణ మండల గ్రామాలలో వివిధ రూపాలలో వివిధ మండపాల్లో గణేశుడు కొలువు తీరాడు. యువజన సంఘాలు కుల సంఘాల యువకులు శనివారం ఉదయం నుండి డాన్సులు చేసుకుంటూ గణేష్ విగ్రహాలను తమ తమ మండల పాలకు తరలించారు. ప్రతి మండపంలో ఉదయం సాయంత్రం పలు రకాల పూజలు నిర్వహిస్తున్నారు. జిల్లా పరిషత్ కామారెడ్డి కార్యాలయంలో తెలంగాణ సంస్కృతి పురాతన కట్టడాలు సంప్రదాయాలు ఉట్టిపడేలా ఫ్లెక్సీలతో మట్టి వినాయక మండపం ఏర్పాటుచేసిన కార్యాలయ ఉద్యోగులు.

జ్వరంతో జాగ్రత్త



- జిల్లా వ్యాప్తంగా పెరుగుతున్న డెంగీ కేసులు
- దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న వైద్యులు
- పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే మేలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జ్వరం వచ్చిందని జాగ్రత్త వహించకుండా నిర్లక్ష్యం చేస్తే మరింత అనారోగ్యం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వర్షాకాలం వచ్చిన తర్వాత ఎక్కడపడితే అక్కడ ఖాళీ ప్రదేశాలలో నీరు నిలువ ఉండడంతో ఆ నీటిలో దోమలు, ఈగలు కాస్త తినే ఆహార పదార్థాలపై వాలడం వల్ల వ్యాధులు రావడంతో పాటు డెంగ్యూ, టైఫాయిడ్ వంటి జ్వరాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్య నిపుణులు చేప్తున్నారు. అందుకే ముందుగా జాగ్రత్త వహించి జ్వర పీడితులు కాకుండా జాగ్రత్త వహించడం చాలా అవసరం. జిల్లాలో మురికి నీరు ప్రవహించకుండా, నీరు నిల్వ ఉండడంతో పాటు, ఓపెన్ ప్లాట్లలో గుంతలలో



నీరు నిలిచి ఉండడంతో, ఎక్కడికక్కడ దోమలు మరింతగా పెరగడంతో జ్వరం తో ఇబ్బంది పడేవారు పెరిగిపోతున్నారు.

జిల్లాలో గత మూడు నెలల నుండి డెంగ్యూ పెరుగుతూనే ఉన్నాయి. జూన్ నెలలో 13 కేసులు నమోదు కాగా, జూలై నెలలో 72 కేసులు నమోదు అయ్యాయి. ఆగస్టు నెలలో అయితే ఏకంగా 249 డెంగ్యూ కేసులు నమోదు కావడం డెంగీ విజృంభిస్తున్న తీరుకు నిదర్శనం. అధికారికంగా ఈ లెక్కలు కాగా అనధికారికంగా వేల సంఖ్యలో ఉండే అవకాశం లేకపోలేదు.

ప్రభుత్వ అధికారులు, జిల్లా యంత్రాంగం ప్రతి శుక్రవారం 'ఫ్రైడే ఫ్రైడే' కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే, ప్రతి పీహెచ్సీ, యుపిహెచ్సి సెంటర్లలో ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లతో అవగాహన కల్పిస్తూ ముందస్తు జాగ్రత్త లు తీసుకోమ్మని సలహాలు, సూచనలు అందిస్తున్నారు. అంతేకాకుండా ఒకవేళ ఎక్కడైనా డెంగ్యూ కేసులు నిర్ధారణ జరిగితే, ఆ ఇంటి కి చుట్టూ ఉండే 100 ఇండ్ల వరకు యాంటీ లార్వా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అదేవిధంగా అని పెరత్రం (స్ప్రే) ని కూడా 50 ఇండ్ల వరకు ఉపయోగిస్తున్నమని ఆదికారులు అంటున్నారు. ఏ జ్వరం అయినా రక్త పరీక్షలు చేసి ఆర్డిటి పరీక్షతో సింటంమ్స్ ఉన్నాయని తెలుసుకోవడంతో పాటు, ఎలీశా టెస్ట్ నిర్వహించిన తర్వాతనే డెంగ్యూనిర్ధారణ చేయనున్నట్టు ప్రభుత్వ వైద్యాధికారులు పేర్కొంటున్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

డాక్టర్ రాజశ్రీ. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



అందరూ జాగ్రత్తలు వహించాలి, ఈగలు, దోమలు వర్షాకాలంలో ఎక్కువగా ఉండడంతో, నీటిని కాచిన నీటిని తాగుతూ, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలి. దోమలు కుట్టకుండా కిటికీ లకు తలుపు లకు మెష్షలను ఏర్పాటు చేసుకుంటూ జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం ప్రభుత్వ యంత్రాంగం, అధికారులే కాకుండా, అందరు వ్యక్తిగతంగా కూడా చేయడంతో దోమలను పెరగనివ్వకుండా లార్వ దశలోని తగ్గించే అవకాశాలు ఉంటాయని, అంతేకాకుండా ఎప్పటికప్పుడు వేడివేడి ఆహార పదార్థాలను తీసుకొని ఆరోగ్యంగా జీవిస్తుండాలని సూచనలు చేశారు. బయట ఆహార పదార్థాలను ఏవి కూడా తినకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం.

డాక్టర్ ఎర్ర శరత్ చంద్ర

చిన్నపిల్లల వైద్య నిపుణులు



వాతావరణ మార్పులతో తుమ్ములు, ముక్కు కారడం, దద్దుర్లు, కళ్ల దురద, చర్మంపై దద్దుర్లు, అలర్జీ వంటి వచ్చే అవకాశాలు ఉన్నాయి. దానితోపాటు పిల్లలలో బ్రోన్కైటిస్, నిమోనియా వంటి శ్వాసకోశ వ్యాధులు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అందుకు ముఖ్యంగా పిల్లలకు దగ్గు, జ్వరం, శ్వాస ఆడక పోవడం, గొంతు నొప్పి, నోటిలో పుండ్లు, చేతుల కాళ్లకు దద్దుర్లు రావడంతో నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని అన్నారు. అధిక జ్వరం, చలి, శరీరం నొప్పులు, అలసట, కాళ్ల నొప్పులు, కండరాల నొప్పులు వంటివి కూడా జ్వరం రావడానికి సూచనలు చేస్తునే, ముందు జాగ్రత్త పడుతూ పిల్లలను డాక్టర్ల వద్దకు సంప్రదించాలని సూచించారు.

కనీస సౌకర్యాల్లేవ్

- జ్యోతిబాపూలే ఎదుట విద్యార్థుల తల్లిదండ్రుల నిరసన



రాస్తారోకో చేపట్టిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

నవతెలంగాణ-బీబీపేట్

బీబీపేట్ మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతిబాపూలే హాస్టల్‌లో సరైన మౌలిక వసతులు లేవని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. ఆదివారం తమ పిల్లలతో కలిసి రోడ్డుపై బైటాయించారు. వారం రోజులు క్రితం కురిసిన వానల కారణంగా పిల్లలు అనారోగ్యాల పాలై అవస్థలు పడుతున్నారని తెలిపారు. అసలే వానాకాలం దానికి తోడు వసతులు లేవని, కిటికీలకు కూడా ఎలాంటి డోర్లు బిగించకుండా చెక్కలతో కాలం వెళ్లదీస్తున్నారని వాపోయారు. విద్యార్థులు అధిక సంఖ్యలో ఉండటం వల్ల అంటు వ్యాధులు ప్రబలి నిత్యం విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దానికి తోడు సరియైన ఆట స్థలం లేకపోవడం తో పిల్లలు మూత్ర విసర్జన స్థలాలలో ఆటలు ఆడవలసి వస్తుందని దీనికి తోడు ప్రిన్సిపల్ లక్ష్మణ్ ప్రవర్తన విద్యార్థుల పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యపు సమాధానంతో పాటుగా తనకేమీ పట్టనట్టు ప్రవర్తిన్నారని, ప్రిన్సిపాల్‌ను బదిలీ చేసి తక్షణమే సరైన ఉన్నత అధికారులు సరైన మౌలిక వసతులతో నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. సుమారు 45 నిమిషాల పాటు ఆందోళన చేపట్టడంతో ఇరు వైపులా వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు తల్లిదండ్రులను సముదాయించి ఆందోళన విరమింపజేశారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట
వారోత్సవాలను జయప్రదం చేయండి

- తెలంగాణ ఉద్యమానికి మతం రంగు పులిమేయత్నం
- కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోనే భూమి, భూక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి పోరు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్



మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించగా.. పాలడుగు భాస్కర్ హాజరై మాట్లాడారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భూస్వాముల దౌర్జన్యాలను నిరసిస్తూ తెలంగాణ ప్రాంతంలో బడుగు బలహీన వర్గాలు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని కమ్యూనిస్టుల నాయకత్వంలో నిర్వహించినట్టు తెలిపారు. ఈ పోరాటంలో 4,000 మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పేదలు ప్రాణాలు కోల్పోయారని అదేవిధంగా తెలంగాణ ప్రాంతంలో పది లక్షల ఎకరాల భూముల్ని పేదలు భూస్వాముల నుండి స్వాధీనం చేసుకు న్నట్టు తెలిపారు. దీని ద్వారా కుల మత ప్రాంతావిభేదాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా పోరాడి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించినట్టు తెలిపారు. నేటి బిజెపి నాయకులు ఈ పోరాటానికి మత రంగు పులిమి హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ ప్రజల త్యాగాలను వక్రీకరిస్తు న్నారని దీన్ని విమోచన అని విద్రోహం అనే పేరుతో పోరాటాన్ని నీరు గార్చటం సరైంది కాదని అన్నారు. ఇది కమ్యూనిస్టుల నాయకత్వంలో ప్రజలు భూములపై హక్కులు సాధించే విజయం పొందిన దినమని వారు తెలిపారు. దీనికి నిజమైన వారసులు కమ్యూనిస్టు పార్టీ నాయకులేనని వారన్నారు. అందువలన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల పేరుతో ప్రజల్లో జరిగిన చరిత్రను తెలియజేయడం కోసం జిల్లాలో బోధన్ నిజామాబాద్ ఆర్మూర్ కేంద్రాలుగా సదస్సులు నిర్వహించాలని జిల్లాకు కమిటీ నిర్ణయించిందని ఇందులో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు వై గంగాధర్, సుజాత, జంగం గంగాధర్, నన్నే సాబ్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను సన్మార్గంలో తీర్చేది టీచర్లే

- ప్రముఖ గాయకురాలు మధుప్రియ

నవతెలంగాణ-సదాశివనగర్



సాంస్కృతిక కళాకారులతో మధుప్రియ

విద్యార్థు లను సన్మార్గంలో తీర్చి దిద్దేది టీచర్లేనని ప్రముఖ గాయకురాలు మధుప్రియ అన్నారు. ఆదివారం మండలం లోని పద్మాజీవాడి గ్రామ శివారులోని గాంధారి రోడ్డు లోని స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాల లోని వార్షికోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నేటి సమాజంలో స్టూడెంట్‌లను ఉత్తమ భావి భారత పౌరులుగా విద్యావంతులుగా తీర్చిదిద్ది ఉపాధ్యాయులేనన్నారు. పిల్లలకు తల్లిదండ్రుల తర్వాత టీచర్లే గురు బాధ్యత అన్నారు. పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులుబాల రామాయణం నాటకమును రెండు గంటల పాటు ప్రదర్శించారు. అనంతరం ఆమె తన పాటలతో విద్యార్థులను ఉర్రుతలూగించారు. బాల రామాయణంలో పాల్గొన్న విద్యార్థులను మధుప్రియ అభినందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి యోసేఫ్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రభుత్వ పాఠశాలలతో పోటీ పడి విద్యనందిస్తూ ప్రోత్సహిస్తున్న స్కూల్ అన్నారు. పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఉత్తమ టీచర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు నృత్యాలు వేశారు. పాఠశాల యాజమాన్యం సదాశివ నగర్ ఎస్సై రంజిత్ కుమార్,గాంధారి ఎస్సై ఆంజనేయులను మెమొంటోలను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.భద్రప్ప, గోపాల్ రెడ్డి, నాగార్జున,పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్‌ల నియామకానికి నోటిఫికేషన్

38 దుకాణాల్లో ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


నిజామాబాద్ జిల్లాలో 38 రేషన్ షాపులు ఖాళీగా ఉన్న డీలర్‌ను భర్తీ చేసేందుకు ప్రభుత్వం నియామకం చేపట్టనుంది. అందుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారి ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తికర అభ్యర్థులు దరఖాస్తులను విద్యా అర్హత, కులము, ప్రాంతీయ ధ్రువీకరణ పత్రాలను గెజిటేడ్ అధికారి చేత అటస్టే చేయించి ఈనెల 9 నుండి 20 సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తు రుసుము 500 రూపాయలతో పాటు రిజర్వ్ చేసిన కేటగిరీలకే చెందుతాయని అన్నారు. ధర్పల్లి మండలంలోని రేకులపల్లి గ్రామానికి ఓసి స్త్రీ, డిచ్పల్లి మండలంలోని ఘన్పూర్ ఎస్సీ స్త్రీ, యానంపల్లి ఓసి, దేవుపల్లి హౌస్ ఆఫ్ అమృతపూర్ బీసీ-ఏ స్త్రీ, ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి ఓసి, తిరుమనపల్లి విహెచ్ స్త్రీ , మాక్లూరు మండలంలోని కృష్ణ నగర్ గ్రామానికి ఎస్టీ స్త్రీ, వల్లభాపూర్ ఈడబ్ల్యూఎస్ ఓసి, గొట్టుముక్కల గ్రామానికి బీసీ- బీ, మోపాల్ మండలంలోని బోర్గాం (పి) ఓసి, తానకుర్దు ఓసి స్త్రీ, కులాస్పూర్ ఓసి, నవీపేట్ మండలంలోని మోకన్ పల్లి బీసీ-సీ, దర్యాపూర్ ఎస్టీ, కోస్లి ఎస్సీ, నందిగాం ఈడబ్ల్యూఎస్ ఓసి, ధర్మరం బీసి - (డి) స్త్రీ, రాంపూర్ బీసీ-ఈ స్త్రీ, ఫతేనగర్ బిసి-ఎ, మోకాన్‌పల్లి ఓసి, నిజామాబాద్ నార్త్ మండలంలోని ద్వారకా నగర్ ఎస్సీ స్త్రీ, నాందేవాడ ఓసి, దుబ్బా బీసి బీ, దుబ్బా ఎస్టీ, మార్వాడి గల్లి ఓసి, నిజామాబాద్ రూరల్ మండలంలోని ముత్తకుంట గ్రామానికి ఎస్సీ, కేశపూర్ ఈడబ్ల్యుఎస్, నిజామాబాద్ సౌత్ మండలంలో వీక్లీ బజార్ బీసీ-ఎ, విక్లీ బజార్ ఓసి స్త్రీ, హైమద్ పూర కాలనీ హెచ్ హెచ్ ఓపెన్, మైసమ్మ వీధి ఓసి, ఖిల్లా రోడ్ ఎస్టి స్త్రీ, హజాం కాలనీ ఓసీ స్త్రీ, బడా బజార్ బిసి-బి, బడా బజార్ ఈ డబ్ల్యూ ఎస్, సిరికొండ మండలంలోని చిన్నవాల్గోట్ ఓసి, న్యావానంది ఓసి స్త్రీ, కేటగిరాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ ఉత్తర్వులు 2016, ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 20 వినియోగదారుల వ్యవహారాల ఆహార, పౌరసరఫరాల శాఖకు నియమ నిబంధనలకు 06-09-2018లో బడి ఉంటాయని తెలిపారు.

మరోసారి ఎస్సారెస్పీ గేట్లు ఎత్తివేత

- 24 గేట్ల ద్వారా1.26 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల
- నిజాంసాగర్ నుంచి సైతం కొనసాగుతున్న నీటి విడుదల



ఎస్సారెస్పీ నుంచి 24 గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు



నిజాంసాగర్ ప్రాజెక్టు ఐదు గేట్ల ద్వారా..

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్/నిజాంసాగర్

అటు మహారాష్ట్రతో పాటు ఇటు మంజీరా నది నుంచి ప్రవాహం పెరగడంతో ఎస్సారెస్పీకి మరోసారి వరద ఉధృతి పెరిగింది. లక్ష క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండగా.. 24 గేట్లు ఎత్తి దిగువకు 1.26 లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరి లోకి విడుదల చేస్తున్నట్టు ఏఈఈ రవి తెలిపారు. భారీ వర్షాలతో గోదావరిలోకి ప్రవాహం పెరిగిన అనంతరం వర్షాలు తగ్గడంతో వరద రాక తగ్గింది. 70 టీఎంసీల నీటి నిల్వ ఉన్న సమయంలో గేట్లు పూర్తిగా మూసివేశారు. అయితే ప్రాజెక్టు ఎగువ ప్రాంతమైన మహారాష్ట్రతో పాటు ఇటు నిజాంసాగర్ గేట్లు సైతం ఎత్తివేయడంతో మంజీరా నీరు వచ్చి గోదావరిలో కలుస్తుండటంతో వరద ప్రవాహం పెరిగింది. దీంతో శనివారం పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరువకావడంతో ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం శనివారం రాత్రి 10:45 గంటలకు 9 గేట్లు ఎత్తి 28,116 క్యూసెక్కుల మిగులు జలాలు దిగువకు విడుదల చేశారు. వరద పెరుగుతున్నా కొద్దీ క్రమంగా గేట్లు ఎత్తివేత పెంచుతూ ఆదివారం సాయంత్రం 7 గంటల సమయానికి 24 గేట్ల ద్వారా 99 వేల 968 క్యూసెక్కులు గొదావరి నదిలోకి వదిలి ఎస్కేప్ గేట్ల ద్వారా 4000 క్యూసెక్కుల జలాలు గోదావరి నదిలోకి వదులుతూ వరద కాలువ ద్వారా 18000 , కాకతీయ ప్రధాన కాలువకు 4000 క్యూసెక్కుల జలాలు వదులుతూ మిషన్ భగీరథ ద్వారా 231 క్యూసెక్కుల త్రాగునీటిని సరఫరా చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు 80.50 టిఎంసి లు కాగా ప్రస్తుతం 1090 అడుగులు 80 టిఎంసి ల నీటిమట్టం కలిగి ఉన్నట్లు ప్రాజెక్టు అధికారులు పేర్కొన్నారు.

ఐదు గేట్ల ద్వారా నిజాంసాగర్ నీటి విడుదల

నిజాంసాగర్‌కు వరద కొనసాగుతోంది. 39 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా.. మొత్తం 5 గేట్లు ఎత్తి దిగువకు అదే స్థాయిలో నీటిని మంజీరా నదిలోకి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1405 అడుగులు (17.802 టీఎంసీలు) కాగా ప్రస్తుతం 1404.62 అడుగుల(17.252 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. నిజాంసాగర్ ఎగువ భాగాన సింగూరు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి నీటిని విడుదల చేస్తుండటంతో ప్రాజెక్టుకు వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది.

అంబులెన్స్‌లో ప్రసవం



నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రానికి చెందిన ఓ గర్భిణిని ఆస్పత్రికి తరలిస్తున్న సందర్భంలో 108 అంబులెన్స్‌లో ప్రసవించిన ఘటన బోధన్‌లో శనివారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన గౌసియ బేగం పురిటి నొప్పులు రావడంతో 108లో శనివారం వేకువ జామున బోధన్ జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. 108 ఉద్యోగులు ఈఎంటీ మహేష్, పైలట్ సాయిలు, ఆశ కార్యకర్త లలిత మహిళకు ప్రసవం నిమిత్తం సేవలు అందించారు. తల్లీ, బిడ్డ క్షేమంగా ఉన్నారు. ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నారు.

వినాయక చవితి పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి

- మాజీ సర్పంచ్ ఎల్లయ్య యాదవ్



మాట్లాడుతున్న మాజీ సర్పంచ్

నవతెలంగాణ-ఎడపల్లి

వినాయక చంటి నవరాత్రి ఉత్సవాలను యువకులు చిన్నారులు గ్రామ పెద్దలు భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని, ఎడపల్లి మాజీ సర్పంచ్ మాణిక్యాల యాదవ్ అన్నారు. మండల కేంద్రం లోని శివాజీ విగ్రహం సమీపాన అంబేద్కర్ యువజన సంఘం గణేష్ మండపాన్ని ఆయన సందర్శించారు. అంబేద్కర్ యువజన సంఘం, ఎస్సీ సెల్ ఎడపల్లి మండల అధ్యక్షుడు కర్రోళ్ల గంగాధర్, మొ ద్దోళ్ల సురేష్ నాయకులు పాల్గొన్నారు.

హున్నాపూర్ గ్రామాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్



నవతెలంగాణ-వర్ని

మండలంలోని హు మ్నాపూర్ గ్రామంలో ఆదివారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పర్యటన చేశారు. గ్రామంలో గత కొద్ది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు దెబ్బ తిన్న, కూలిన ఇండ్లను పరిశీలించారు. నివాసం చేయడానికి ఇబ్బందిగా ఉన్న ప్రజల వివరాలు నమోదు చేసుకొని, వారి కుటుంబాలకు పునరావాసం కలిపించేలా చూడాలని తహసీల్దార్ సాయిలుకు తెలిపారు. ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్లలో వారిని నమోదు చేసి ఇండ్లు అందించేలా చూస్తామని అన్నారు. గ్రామంలో సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకొన్నారు. తదుపరి గ్రామ యువకులు సబ్ కలెక్టర్‌ను, తహసీల్దార్ సాయిలు శాలువతో కప్పి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయిలు, అశోక్, తదితరులు ఉన్నారు.

గణేష్ మండపాల వద్ద అన్నదానాలు



కమ్మర్‌పల్లి : అన్నదానంలో పాల్గొన్న గ్రామస్తులు

నవతెలంగాణ-ముప్కాల్/మాక్లూర్/కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని సుభాష్ కాలనీలో పూసవర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన సత్రం విజయవంతం చేశారు. పలు కాలనీల్లో సైతం అన్నదాన కార్యక్రమం యూత్ సభ్యులు చేపట్టారు. వేంపల్లి, రెంజర్ల, నల్లూర్, నాగంపేట్, వెంచిర్యాల, కొత్తపల్లి గ్రామాల్లో గణేష్ మండపాల్లో నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గణేష్ మండపాల నిర్వాహకులు, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

మాక్లూర్ :మండల కేంద్రంలోని సార్గమ్మ వద్ద గల ఫ్రీడం యూత్ గణపతి వద్ద అన్నదానం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి :మండల కేంద్రంలో ఆదివారం స్థానిక గ్రామ పంచాయతీ సమీపంలో 2007-08 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు ప్రతిష్టాపన చేసిన వినాయక మండపం వద్ద అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానంలో సుమారు 1500 మంది పాల్గొని భోజనాలు చేశారు.

సేవలందించిన అధికారులకు సన్మానం



అధికారులను సన్మానిస్తున్న వీడీసీ సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని గోవింద్ పెట్, గ్రామంలో గ్రామభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామానికి స్వచ్చందంగా సేవాలాందించి శ్రమపడినందుకు

ముగ్గురు అధికారులకు విడిసి ఆధ్వర్యంలో ఆదివారం సభ్యులు సన్మానం చేసారు. గ్రామ పంచాయతీ సెక్రటరీగా ఉత్తమ అవార్డు పొందిన సుకన్య గ్రామానికి ఏడు సంవత్సరాలుగా సేవలందించి బదిలీపై వెళ్లిన వ్యవసాయ శాఖ ఏఈఓ శరత్‌ను అదేవ్యవసాయ శాఖకు కొత్తగా వచ్చిన ఏఈఓ గంగాజలను విడిసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజ్ కుమార్, గ్రామమాజీ ఉపసర్పంచ్, గంగాధర్, అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది, వారు చేసిన సేవలను గుర్తుచేసుకుని గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



ఆర్థిక సాయం చేస్తున్న పలువురు

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని కొడిచర్ల గ్రామంలో శ్రీ శంకరి మారుతిగొండ తండ్రి మల్కొండ గారి నివాసం ఉంటున్న ఇల్లు షార్ట్ సర్క్యూట్ వలన ప్రమాదవశాత్తు ఆదివారం కాలిపోయింది. అట్టి సంఘటనలో రెండు క్వింటాళ్ల బియ్యం, పప్పులు, మొదలగు నిత్యవసర సరుకులు, 1,50,000 నగదు, పుస్తెలతాడు రెండు తులాలు, పట్ట గొలుసులు 10 తులాలు, భూమి పట్టా పాస్ బుక్కులు, ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, ప్లాట్ల సర్టిఫికెట్లు, బట్టలు, వంట సామాగ్రి పూర్తిగా కాలిపోయినవని తహసీల్దార్ జె.మల్లయ్య తెలిపారు. నిరాశ్రయులు అయిన కుటుంబంను, రెవెన్యూ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా చేశారు. తక్షణ సహాయం కింద బాధిత కుటుంబానికి రూ.5000 నగదు, 25 కిలోల బియ్యం అందజేశారు.

వైద్యుల కొరత.. అందని వైద్యం

- 10 నెలలుగా వైద్యులు లేరు
- ఏఎన్ఎంతో రక్త నమూనాల సేకరణ
- రోజూ 60 నుంచి 70 మంది ఓపి
- ఆయుష్మాన్ వైద్యురాలితో వెళ్లదీస్తున్న వైనం
- జిల్లా యంత్రాంగానికి సమాచారం ఇచ్చిన పట్టించుకోని వైనం

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి రోజు సుమారు 60 నుంచి 70 మంది రోగులు వైద్యం చేయించుకోవడానికి వస్తుంటారు. వారికి వైద్య సేవలు అందించడానికి వైద్యులు లేదు. ఇక్కడ తొమ్మిది నెలల నుంచి వైద్యులు లేక రోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ల్యాబ్ టెక్నీషియన్‌లేక ఏఎస్ఎం రక్త నమూనాలు సేకరిస్తున్నారు. ఆయుష్మాన్ వైద్యురాలితో వెళ్లదీసున్నారు. జిల్లా యంత్రాంగానికి ఎన్ని సార్లు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



వైద్యులు లేకపోవడంతో ఖాళీగా ఉన్న చైర్

ఆయుష్మన్ వైద్యులే దిక్కు

గత పది నెలల నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు లేకపోవడంతో అప్పటి నుంచి ఆయుష్మాన్ వైద్యురాలు వరలక్ష్మి ఆయుస్మాన్ వైద్యంతో పాటు జనరల్ వైద్యం కూడా చేస్తున్నారు. ఆమె చదివిన చదువు ఒక్కటి చేసే వైద్య మరొక్కటి అవుతుంది. ఆమె వైద్యం వికటిస్తే ప్రమాదం ప్రజలకు జరుగుతుందని వెంటనే వైద్యులను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఆయుష్మాన్‌కే జ్వరం...

ఆయుష్మన్ వైద్యురాలు వరలక్ష్మికి జ్వరం రావడంతో ఆమె సెలవుల్లో ఉంది. ప్రస్తుతం మెడికలిస్ట్, స్టాఫ్ రోగులను చూస్తూ వైద్యం చేస్తూ మందులను ఇస్తున్నారు.

ఏఎన్ఎంతో రక్తపరీక్షలు నమూనా సేకరణ...

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వచ్చిన రోగులకు సంబంధించిన రక్త నమూనాలను తీయడానికి ప్రత్యేక ల్యాబ్ టెక్నీషియన్ ఉంటారు. కానీ ఇక్కడ ల్యాబ్ టెక్నీషియన్ సిబ్బంది లేక ఓ ఏఎన్ఎం ద్వారా రక్త పరీక్షలకు నమూనాలను తీయిస్తున్నారు.

ఇంఛార్జి వైద్యులు వారానికో సారి..

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెగ్యులర్ వైద్యులు లేనందున ఇంఛార్జి వైద్యులుగా కల్లెడ పీహెచ్‌సికి చెందిన వైద్యులు ప్రకాష్‌ని ఇంచార్జి గా నియమించారు.

ఆయన అక్కడ ఇక్కడ చూసుకోవాలని వారానికి ఒక్కసారి వచ్చి చూస్తారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల కొరతపై ఉన్నత అధికారులకు తెలిపిన ఎవ్వరూ కూడా స్పందించడం లేదనీ, సరిపడ వైద్యులను, ల్యాబ్ టెక్నీషియన్ నియమించి ప్రజా ఆరోగ్యాలపై శ్రద్ధ వహించాలని స్థానికులు కోరుతున్నారు.

నష్టం వివరాలను అధికారులకు అందజేయండి

- ఎంపీడీవో చింతరాజ శ్రీనివాస్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా మండలంలో ప్రజలు తమకు ఏమైనా నష్టం జరిగితే సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయాలని ఎంపీడీ వో చింత రాజా శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలో ఏవైనా ఇండ్లు, గుడిసెలు పాక్షికంగా గాని పూర్తిగా గాని కూలిపోయినట్లయితే, మనుషులు, పశువులు, గొర్రెలు, మేకలు ఏవైనా వర్షాలకు చనిపోయినట్లయితే అట్టి వివరాలు వెంటనే తహసిల్దార్‌కు అందజేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్లు ఏవైనా చెడిపోయినట్లయితే పంచాయతీ రాజ్ సంబంధించినవైతే పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాసులు, ఆర్అండ్‌బి రోడ్లు అయితే ఏఈ నరసయ్యకు తెలియజేయాలన్నారు. చెరువులు, కుంటలు తెగిపోయి నష్టం జరిగితే ఇరిగేషన్ ఏఈ ప్రీతం, పాఠశాల భవనాలు, అంగన్వాడి భవనాలు కూలిపోయినట్లే నష్టం జరిగితే తక్షణమే సంబంధిత మండల సూపర్‌వైజర్ అధికారికి, తహసిల్దార్‌కు వివరాలు అందజేయాలన్నారు. తాగునీటికి సంబంధించినవి ఏవైనా నష్టం జరిగితే ఏఈ ఆర్డబ్ల్యూఎస్ అమీర్ ఖాన్, మిషన్ భగీరథకు సంబంధించినవి ఏమైనా నష్టం జరిగితే సంబంధిత ఏఈ సమాచారం అందజేయాలన్నారు. మండల పంచాయతీ అధికారి పూర్తి కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. సంబంధిత మండల స్థాయి అధికారులైన ఇంజనీర్లు, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, ఇరిగేషన్ శాఖ, మండల విద్యాధికారి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్పందించి మండలంలో ఎలాంటి నష్టం జరిగినా వివరాలు అందజేసి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం సంబంధితులకు అందేందుకు సహకారం అందించాలని కోరారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు చేసుకోవాలి

- బోధన్ రూరల్ సీఐ నరేష్

నవతెలంగాణ-రెంజల్

ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని బోధన రూరల్ సీఐ నరేష్ స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని నీల గ్రామంలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమజ్జన సమయంలో యువత మద్యం సేవించకుండా భక్తి శ్రద్ధలతో నిమజ్జన శోభాయాత్ర జరుపుకోవాలని సూచించారు. శోభయాత్ర రూట్ మ్యాప్‌ను పరిశీలించిన ఆయన గ్రామంలో గుంతలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయితీ సిబ్బందికి సూచించారు. అలాగే విద్యుత్ ప్రమాదాలు ఏర్పడకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో రెంజల్ ఎస్సై ఈ.సాయన్న, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ సాయిలు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

బస్సు ఎక్కబోతు అదుపుతప్పి కింద పడ్డ వ్యక్తి

- ఎడమ కాలు పై నుండి వెళ్లిన బస్సు టైరు



బస్సు నుంచి పడి తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని బస్టాండ్ లో ఆర్టీసీ బస్సు కాలుపై నుండి వెళ్లిన సంఘటనలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. సంఘటనకు సంబంధించి బాధితుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన తిప్పర్తి గంగాధర్ (59), తన తల్లి తిప్పర్తి విమలతో కలిసి నిజామాబాద్ వెళ్లేందుకు బస్టాండ్లో వేచి ఉన్నాడు. హుజురాబాద్ డిపో బస్సు వరంగల్ నుండి నిజామాబాద్ వెళ్లేందుకు కమ్మర్ పల్లి బస్టాండ్ కు చేరుకుంది. మొదట విమల బస్సు ఎక్కి లోపలికి వెళ్ళింది.తర్వాత గంగాధర్ బస్సు ఎక్కి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగానే డ్రైవర్ బస్సును ముందుకు కదిలించడంతో అదుపుతప్పి కింద పడ్డాడు. కిందపడ్డ గంగాధర్ ఎడమ కాలుపై నుండి బస్సు ముందు టైరు వెళ్లడంతో తీవ్ర రక్త గాయాలయ్యాయి. ఘటనను గమనించి బస్టాండ్ లోని ప్రయాణికులు కేకలు వేయడంతో డ్రైవర్ బస్సును ఆపివేశాడు. ఎడమ కాలు అంగవైకల్యం ఉన్న కొడుకు అదే కాలుపై నుండి బస్సు టైర్ వెళ్లి తీవ్ర గాయాలు కావడంతో తల్లి విమల బోరున విలపించింది.బాధితుడు గంగాధర్ ను 108 అంబులెన్స్‌లో ఆర్మూర్ లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా బస్సును నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా నడిపి ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ కుమారస్వామిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన బస్సులోని ప్రయాణికులను వేరే బస్సుల్లో ఎక్కించి పంపించారు.

మట్టి గణపతుల పంపిణీ

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో మొట్ట మొదటి సారిగా 800 మట్టి గణపతి ప్రతిమలను మండల కేంద్రంలోని సలిగంటి, ఆర్మూర్ గల్లీ భక్త హనుమాన్ టెంపుల్‌ల వద్ద గ్రామస్తులకు కుందారపు శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకై తన వంతు బాధ్యతగా మట్టి గణపతులు పంపిణీ చేస్తున్నాననితెలిపారు. కార్యక్రమంలో విడిసి అధ్యక్షుడు కందారపు రమేష్, కత్రాజి నరేందర్, అంబటి నవిన్, సంజీవ్ గౌడ్, అంబటి కిషన్, నాగుల రాజేంధర్ గౌడ్, బూసం సత్యనారాయణ, పాడిదే సురేష్, తౌట్ రాజేష్, కెజిసి యూత్ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్ : వినాయక చవితి సందర్భంగా పడకంటి రాము, సాత్విక దంపతులు 500 మందికి మట్టి గణపతి ప్రతిమలను వారి గృహం వద్ద పంపిణీ చేశారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి సంతోషంగా గణపతుల్ని తీసుకుని వెళ్లారు. పడకంటి రాము చేసే వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా మట్టి గణపతుల్ని పంచటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పడకంటి రాము, సాత్విక, అక్షర, ఆదిత్య, కట్ట సతీష్, పాల్గొన్నారు.



కంఠేశ్వర్: మట్టి గణపతిని అందజేస్తున్న పలువురు

ఎడపల్లి : కాలుష్య నివారణకు మట్టి గణపతులు ఎంతో మేలని ఎస్సై వంశీకృష్ణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పెరిక లింగం, ఉపాధ్యాయులు ఎనుగు కిషోర్ కుమార్, స్థానిక మాజీ సర్పంచ్ మానికోళ్ల యల్లయ్య యాదవ్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జోగ్గరు మోహన్, మచ్కూరి గంగాధర్, పోచయ్య, గంగాధర్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా కొలువుదీరిన గణనాథులు

- ఊరేగింపుగా తెచ్చిన గణేష్ మండలి నిర్వాహకులు

నవతెలంగాణ-బోధన్

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని ఏక చక్రేశ్వర శివాలయంలో సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయకుడిని శనివారం ప్రతిష్ఠించారు. హనుమాన్ మందిరంలో ఆలయ కమిటి ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించారు. బోధన్ ఉమ్మడి మండలంలో వాడవాడలా గణేష్ ప్రతిమలు ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువకులు కేరితంల మధ్య వినాయక విగ్రహాలను తరలించి ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ మహారాజ్, పూజారి మహేష్ పాఠక్ గణనాథుని ప్రత్యేక పూజలు చేశారు. పట్టణానికి చెందిన పలువురు పుర ప్రముఖులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాలు..

పోతంగల్ : మండలంలోని ప్రజలు గణనాథుని ప్రతిమను ప్రతిష్టాపన చేశారు. పూలతో, 21రకాల ఆకులతో, ఫలాలు సమర్పించి పూజలు చేశారు.

ఎడపల్లి : మండలంలో గణేష్ మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో హనుమాన్ మందిరం వద్ద నుంచి భాజా భజంత్రీల మధ్య వినాయకులను శోభయాత్రగా మండపాల వద్దకు తెచ్చారు. అనంతరం మండపాలలో నిర్వాహకులు విగ్రహాలను ప్రతిష్టాపించారు. మండలంలోని పలు గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలను మండప నిర్వాహకులు నిర్వహించారు. ఎస్సై వంశీకృష్ణ, పోలీస్ సిబ్బంది గణేష్ మండపాలను ఎప్పటికప్పుడు సందర్శించి పర్యవేక్షిస్తున్నారు. గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సలహాలు, సూచనలు, చేస్తున్నారు.



భీంగల్ రూరల్: గణేషున్ని ఊరేగింపుగా తీసుకువస్తున్న అసోసియేషన్ సభ్యులు

మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద, ఆదివారం దాతలు ఏనుగు కిషోర్ కుమార్, ఎడపల్లి సహకార సంఘం డైరెక్టర్ మొద్దోళ్ల సురేష్, సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మేతరి గంగాధర్, ఏనుగు శ్రీనివాస్, బూడిది గంగాధర్, డల్ల సురేష్, జొగ్గారి మోహన్, గిర్ని రాములు, భక్తులు, తదితరులు పాల్గొనారు.

కమ్మర్‌పల్లి : అన్ని గ్రామాల్లో ప్రజలు వినాయక చవితి పర్వదినాన్ని వినాయక చవితి పండగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఇంటింటా గణపతి ప్రతిమలను ప్రతిష్టించుకొని ప్రత్యేక పూజలు చేసి, ఉండ్రాలను నైవేద్యంగా సమర్పించారు. పలువురు పర్యవరణ కాలుష్యంపై ఉన్న అవగాహనతో మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్టించుకొని పూజలు చేశారు. చిన్న పెద్ద తేడ లేకుండా గ్రామాల్లో వాడ వాడల్లో భారీ వినాయక విగ్రహాలను, వివిధ ఆకృతులలో ప్రతిష్టించారు. వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించు కోవాలని కమ్మర్‌పల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి సూచించారు. ప్రతీ మండపం వివరాలు పోలీసులకు అందించాలని, మండపాల వద్ద కమిటీ సభ్యులు అందుబాటులో ఉండాలని,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. మండపాల వద్ద డీజేలు ఏర్పాటు చేయరాదని, రాత్రివేళలో మద్యం సేవించినా, పేకాట ఆడినా, ప్రజలకు ఇబ్బందులకు గురిచేసినా కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.నిమజ్జనం రోజున మత సామరస్యాన్ని కాపాడుకునే విధంగా కార్యక్రమం నిర్వహించుకోవాల న్నారు. ప్రతిష్టాపననోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

డిచ్‌పల్లి : తెలంగాణ యూనివర్సిటీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఓల్డ్ బాయ్స్ హాస్టల్‌లో వినాయకుడిని ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఎబివిపి పూర్వ రాష్ట్ర అధ్యక్షులు, ఇందూరు విభాగ్ ప్రముఖ్ రెంజర్ల నరేష్ జాతీయ కార్యవర్గ సభ్యులు బి.శివ ,యూనివర్సిటీ అధ్యక్షులు సాయికుమార్, ఉపాధ్యక్షులు తరుణ్, అనిల్, నాయకులు పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలోని సాటాపూర్ రామాలయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు గోవర్ధన్ 14వేల116 రూపాయలతో గణేష్ విగ్రహాన్ని విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ లచ్చే వార్ నితిన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ కు వారు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు చంద్రశేఖర్, గ్రామ యువత పాల్గొన్నారు.

భీంగల్ రూరల్ : భీంగల్ పట్టణంలోని బొర్ర హనుమాన్ యూత్ అసోసియేషన్ (బొదిరే గల్లీ) ఆధ్వర్యంలో గణనాథుని విగ్రహం ప్రతిష్ఠించారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ: మూడు గైండ్ల సంఘాల ఆధ్వర్యంలో బొర్ర హనుమాన్ మందిరం లో గణనాథుని విగ్రహ ప్రతిష్టాపన చేస్తున్నామన్నారు. జరిగింది. తదనంతరం బొర్ర హనుమాన్ యూత్ అసోసియేషన్ పురానిపేట్ రోడ్ రైస్ మిల్ నుండి గణనాథుని డప్పు చప్పుళ్లతో, భజనలతో, డీజే పాటలతో, డాన్సులతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. నిత్యాన్నదానం జరుపుతామని తెలిపారు. కార్యక్రమంలో మూడు గైండ్ల సంఘాలు, యూత్ సభ్యులందరూ పాల్గొన్నారు.

మండలంలోని జగిర్యాల గ్రామంలో బుల్స్ యువజన సంఘం ఖరీదైన లంబోదరుడిని ఏర్పాటు చేశారు. బొజ్జ గణపయ్యని ఆలయంలో ఉండే పల్లకిలో తరహా అలంకరణ చేశారు.

ఊరంతా ఒకటే గణపతి



నవతెలంగాణ-లింగంపేట్

వినాయక చవితి సందర్భంగా లింగంపేట్ మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో గ్రామస్తులు గ్రామంలోని ప్రధానా కూడలి వద్ద ఒకటే గణనాథుని ప్రతిష్ఠించారు. గ్రామంలో అన్ని కులాల వారు కుల సంఘాల సభ్యులు అభిప్రాయం మేరకు గ్రామస్తులందరూ కలసి గణనాథుని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించి ప్రధాన కూడలి వద్ద ప్రతిష్టించారు. రోజువారిగా అన్ని కులాల వారు పూజలు నిర్వహిస్తున్నారు. లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాలలో ఆడిగడుగునా వినాయక మండపాలు ఏర్పాటుచేసి వినాయకులను ప్రతిష్టించారు కుల సంఘాల ఆధ్వర్యంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో వినాయకులను ప్రతిష్టించారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రం లో ఆర్య వైశ్య గణేష్ మండలి, లయన్స్ క్లబ్, దేవి డెవలపర్స్ వారి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినమును పురస్కరించుకొని ప్రజలు పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోని పూజలు నిర్వహించుకోని వినాయక చవితి పండగ ఘనంగా నిర్వహించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య గణేష్ మండలి మండల అధ్యక్షులు బొడ్డ రాజు, టౌన్ అధ్యక్షులు గంగ ప్రవీణ్ కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కాశిరెడ్డి, కార్యదర్శి వేణుగోపాల్, సభ్యులు కొంతం రాజు కుమార్, సంతోష్, దేవి డెవలపర్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మట్టి గణపతిని పంపిణీ చేస్తున్న పలువురు

ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరిగిన ఓపీ

- పీఎంపీ, ఆర్ఎంపీల వైద్య చికిత్సల పట్ల భయం
- పీహెచ్సీలకు క్యూ కడుతున్న రోగులు
- వెక్కిరిస్తున్న వైద్య సిబ్బంది కొరత

నవతెలంగాణ-భిక్కనూర్

అనుభవం లేకుండానే తమ పరిధికి మించి పలువురు ఆర్ఎంపీలు, పీఎంపీలు చికిత్సలు నిర్వహించడంతో ఇటీవల జిల్లా వ్యాప్తంగా నలుగురు మృతిచెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఆ క్లినిక్‌లకు వెళ్లేందుకు రోగులు జంకుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి తరలి వెళ్తున్నారు. దీంతో పీహెచ్సీలలో ఓపీ కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కాగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రథమ చికిత్స కేంద్రాల తనిఖీలలో భాగంగా అర్హత, సర్టిఫికెట్, హెవీడోస్ మందులు రోగులకు అందజేస్తూ వైద్యం చేస్తున్న వైద్యులు ఎక్కడ తమ ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేస్తారన్న భయంతో తనిఖీల సమయంలో ప్రథమ చికిత్స కేంద్రాలను మూసేసి వెళ్ళిపోతున్నారు. కొన్ని సంవత్సరాల నుంచి వచ్చిరాని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్యులపై జిల్లా వైద్యాధికారులు ఒక్కసారిగా దాడులు చేయడంతో గ్రామాలలో ఎవరు నకిలీ వైద్యులు, ఎవరు అసలు వైద్యులు అన్న విషయాలు బహిర్గతమవుతున్నాయి.

జిల్లావ్యాప్తంగా ప్రథమ చికిత్స కేంద్రాల తనిఖీలు చేపట్టడంతో గ్రామాలలోని ప్రథమ చికిత్స కేంద్రాలు మూసేయడంతో అనారోగ్యానికి గురైన ప్రజలు చికిత్సల కొరకు బస్తీ దావకానాలకు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్య సేవల కొరకు వెళ్తున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా భిక్కనూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి సేవలు పెరిగాయి. గతంలో 100 లోపు వచ్చే ఒపి ప్రథమి చికిత్స కేంద్రాల తనిఖీలు పెరగడంతో 100కు పైగా ఒపి సేవలు పెరిగాయి. సీజనల్ వ్యాధుల కాలంలో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు చేయాలని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మెడికల్ అధికారులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంచి వైద్య సేవలు చేస్తూ ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచనలు సలహాలు అందజేస్తున్నారు. సీజనల్ వ్యాధుల కాలంలో గ్రామాల్లోని బస్తీ దావకానాలు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు సంబంధించి మందులు అందుబాటులో ఉంచుతున్నామని మెడికల్ అధికారులు తెలియజేస్తున్నారు.



వైద్యం చేస్తున్న వైద్యులు

కొనసాగుతున్న ప్రథమ చికిత్స కేంద్రాల తనిఖీలు..

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా నిత్యం మండలంలోని ప్రథమ చికిత్స కేంద్రాలను మెడికల్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. తనిఖీల సమయంలో మూసేసి వెళ్లిపోయిన ప్రథమ చికిత్స కేంద్రాలను మరోసారి తనిఖీలు చేస్తూ వివరాలు సేకరిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా చికిత్సలు నిర్వహిస్తే సీజ్ చేస్తూ సంబంధిత వివరాలు జిల్లా వైద్యాధికారులకు అందజేస్తున్నారు.

భయంతో మూసేసుకుంటున్న ప్రథమ చికిత్స కేంద్రాలు..

మెడికల్ అధికారులు తనిఖీలలో భాగంగా గ్రామాలలోని ప్రథమ చికిత్స కేంద్రాలు భయంతో మూసేసుకుంటున్నారు. ఏ తప్పు చేయని ఆర్ఎంపి, పిఎంపీలు ఎందుకు మూసేసి వెళ్ళిపోతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అన్ని పసలైన పత్రాలు ఉంటే మెడికల్ అధికారులకు సమర్పించాల్సింది. పోయి తప్పు చేసినట్లు భయంతో తనిఖీల సమయంలో అందుబాటులో ఉండకుండా మరోచోట ఉన్నామని, ఊరిలో లేమని, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి కలుస్తామని మెడికల్ అధికారులకు సమాచారం ఇస్తూ తప్పించుకుంటున్నారు.

అర్హత, సర్టిఫికెట్, హెవీడోస్ మందులతో చికిత్సలు..

సర్టిఫికెట్ ఒకరి పేరుతో డిఎంఎల్‌టి, ఫార్మసీ చేసిన వారు కూడా గ్రామాలలో ఆర్ఎంపి, పి.ఎం.పి బోర్డులు పెట్టుకుని వైద్యం చేయడంతో మెడికల్ అధికారుల తనిఖీల లో భాగంగా నకిలీ వైద్యుల విషయాలు బహిర్గతం అవుతున్నాయి. జంగంపల్లి గ్రామంలో ఎంఎల్‌టి, ఆయుర్వేద, ఆర్.ఎం.పి, పిఎంపి సర్టిఫికెట్ లేనివారు వైద్యం చేయడంతో ఆసుపత్రులను సీజ్ చేశారు. తనిఖీలలో భాగంగా ప్రథమ చికిత్స కేంద్రాలలో ఎంబిబిఎస్ స్థాయిలో అందించే మందులు, హెవీడోస్ రోగులకు అందజేస్తున్న విషయాలు బహిర్గతమవుతున్నాయి.

అనుభవం లేకుండానే చికిత్సలు చేస్తున్న వైద్యులు...

వైద్యం విషయంలో ఎలాంటి అనుభవం లేని వారు కూడా గ్రామాలలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసుకొని వైద్యం చేస్తున్నారు. వచ్చిరాని వైద్యంతో సూదులు, ఐవీలు రోగులకు ఎక్కిస్తూ పరిస్థితి విషమించడంతో పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచిస్తున్నారు. తనిఖీలలో భాగంగా గ్రామాలలోని ప్రథమ చికిత్స కేంద్రాలలో ఎవరు అనుభవం ఉన్నవారు, ఎవరు అనుభవం లేని వారు వైద్యం చేస్తున్నారో అన్న విషయాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి.

వైద్య సిబ్బంది కొరత అధిగమిస్తే మరింత మేలు

జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. సీజనల్ వ్యాధుల కాలంలో సిబ్బంది కొరత కారణంగా ఉన్న సిబ్బంది చేత వైద్యం చేస్తున్నారు. భిక్కనూరు పట్టణ కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 2 మెడికల్ అధికారులు, 1 స్టాఫ్ నర్స్, 2 వైద్య సిబ్బంది, 6 ఫీల్డ్ రెగ్యులర్ ఏఎన్ఎం ఖాళీగా ఉన్నాయి. అలాగే ల్యాబ్ టెక్నీషియన్, ఎల్ డి కంప్యూటర్, ఎల్‌టి, హెచ్ఇవో డిప్యూషన్ కారణంగా తీవ్రంగా సిబ్బంది కొరత ఏర్పడుతుంది. అధికారులు స్పందించి సీజనల్ కాలంలో ప్రభుత్వ ఆసుపత్రులలో సిబ్బంది కొరత లేకుండా చూడాలని మండల ప్రజా ప్రతినిధులు, ప్రజలు కోరుచున్నారు.

ఏది ఏమైనా పటికి నలుగురు ప్రాణాలు పోతే తప్ప జిల్లా అధికారులు ప్రథమ చికిత్స కేంద్రాలపై తనిఖీలు చేయలేదని. ముందు జాగ్రత్తగా గ్రామాలలో వైద్యం చేస్తే ప్రథమ చికిత్స కేంద్రాలపై ముందస్తుగా మండల మెడికల్ అధికారులు వైద్యం చేస్తున్న వైద్యులపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాల విషయంలో జిల్లా వైద్యాధికారులు అసలు నకిలీ వైద్యులను గుర్తించి ప్రజల ప్రాణాలు కాపాడాలని, పరిమితికి మించి వైద్యం చేయకుండా వైద్యాధికారులు ప్రథమ చికిత్స కేంద్రాలకు ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని ప్రజలు కోరుచున్నారు. ఏ వైద్యులు కూడా ప్రజల ప్రాణాలు తీయాలని కోరుకోరు కానీ కొందరు వచ్చిరాని వైద్యంతో డబ్బులకు ఆశపడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ హెవీడోస్ మందులు ఇస్తూ రోగుల ప్రాణాలకు పోవడానికి కారణం అవుతున్నారు. నిర్లక్ష్యంగా వైద్యం చేస్తూ కొందరు ప్రథమ చికిత్స కేంద్రాల కారణంగా గ్రామాలలో అర్హత, అనుభవం ఉన్న ఆర్ఎంపీ, పి ఎం పి లకు మాయని మచ్చగా ఏర్పడుతుంది.

అమెరికా పర్యటనలో పారిశ్రామికవేతలతో ఎమ్మెల్యే భేటీ

నవతెలంగాణ-మద్నూర్



అమెరికాలోని డల్లాస్ ఎయిర్ పోర్టులో టెలికాం దిగ్గజం, పారిశ్రామికవేత్త, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చైర్మన్ సామ్ పిట్రోడా గారిని కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అమెరికా పర్యటనలో ఎమ్మెల్యే పలువురు ప్రముఖులను కలవడం విశేషం.

టార్పాలిన్ కవర్ వితరణ

నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణ కేంద్రంలో అనాధ అయిన నిరుపేద కుటుంబానికి చెందిన భాగ్యలక్ష్మి ఇంట్లోకి వర్షం నీరు రావడం, ఇంటి దీన పరిస్థితిని గమనించిన ప్రముఖ వ్యాపారవేత్త, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పురాం రాజమౌళి బాధితురాలికి రెండు టార్పలిన్ కవర్లు వితరణ చేశారు. నిరుపేద కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని సూచించారు.

శ్రీ భక్త మార్కండేయ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-బీబీపేట్

మండల కేంద్రంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం బీబీపేట కార్యవర్గ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా తుమ్మ రాజేందర్, ఉపాధ్యక్షుడు దుడుగు రమేష్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల పురుషోత్తం, కోశాధికారి గడ్డం నరేష్, కార్యదర్శి తుమ్మ మహేందర్ సలహాదారులు చందుపట్ల శ్రీహరి, బత్తిని జనార్దన్, సిరిగాద నాగరాజు, బోడ ఆనందం కార్యవర్గ సభ్యులు చందుపట్ల సందీప్, చింతకింది వేణు, దుడుగు గణేష్, క్యాదరి రాజు, మామిడాల రమేష్, మచ్చ రాజులు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం డివిజన్ అధ్యక్షులు తుమ్మ మచ్చెందర్ వారికి సన్మానం చేసి అభినందించారు. కార్యక్రమంలో చందుపట్ల విఠల్, అంకాలం నరేందర్, తుమ్మ రవీందర్, కొలమద్ది వెంకటేశం, సంఘ సభ్యులు అధిగ సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని గుర్జకుంట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త నర్సింలు మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

యువసేన యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యువసేన యూత్ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

నవతెలంగాణ-మాచారెడ్డి



బీరువ తాళం పగుల కొట్టిన దొంగలు

తాళం వేసిన ఇంట్లో చోరీ చోటుచేసుకున్న ఘటన మాచారెడ్డి మండలం లచ్చపేట్ గ్రామంలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఈ నెల 5వ తేదీనా లచ్చ పేట గ్రామానికి చెందిన జనగామ దేవలక్ష్మి తన ఇంటికి తాళం వేసి తన కూతురితో బోనగిరి బంగారు లింగం దేవస్థానంకి వెళ్లి దర్శనం ముగించుకొని ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటికి వేసిన తాళం తీయగా అప్పటికే తాళం తీసి ఉందని, లోపల బీరువా తాళం పగలగొట్టి తలుపులు తీసి ఉన్నాయని తెలిపారు. ఇతర సామాన్లు బట్టలు చిందరవందరగా పడి ఉండగా వెళ్లి చూసేసరికి బీరువాలో ఉన్న నాలుగున్నర తులాల బంగారం, 20 తులాల వెండిని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్టు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు మాచారెడ్డి ఎస్ఐ తెలిపారు.

భర్తను హత్య చేసిన భార్య

నవతెలంగాణ-లింగంపేట్



భర్త తాగుడుకు బానిసై ఎలాంటి పని చేయకపోవడంతో విసుకు చెంది భర్తను హత మార్చితే రైతు బీమా సొమ్ము వస్తుందని ఆశపడిన ఇల్లాలు భర్తను హతమార్చిన ఘటన లింగంపేట్ మండలం మాలోత్ తండాలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపేట్ మండలం మాలోత్ తండాకు చెందిన బాదావత్ లాల్ సింగ్ (44) ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తుండేవాడు. ఇటీవల ఆటో మరమ్మతులకు రావడంతో చేతిలో సొమ్ము లేక మద్యానికి బానిసై ఖాళీగా ఉంటున్నాడు. దీంతో విసుగు చెందిన భార్య సుశీల భర్తను హతమార్చిస్తే రైతు బీమా వస్తుందని ఆశతో శుక్రవారం రోజున భర్తను తీసుకొని వారి తల్లిగారిల్లు అయిన పిట్లం మండలం సిద్ధాపూర్‌కు తీసుకెళ్లినట్లు తెలిపారు. శుక్రవారం రోజు వెళ్లినప్పటి నుంచి ఫుల్లుగా మద్యం తాగిపించి ధసుశీల అన్నదమ్ములతో కలిసి భర్తను హత్య చేసి అక్కడే పడేసి శనివారం తండాకు వచ్చినట్లు తెలిపారు. తండాకు వచ్చిన సుశీల భర్త ఎక్కడ పోయిందని ఆరా తీసి ఆదివారం రోజు ఇంకా రాలేదు ఎక్కడ చనిపోయాడో నని రోధిస్తూ ఉంది. తండా వాసులకు అనుమానం వచ్చి శుక్రవారం రోజు ఇద్దరు కలిసి వెళ్లారని ఇప్పుడు ఎక్కడికి వెళ్ళాడు నీ భర్త అని గట్టిగా బెదిరించి నిలదీయడంతో జరిగిన విషయం చెప్పింది. ఆమెను లింగంపేట్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి అప్పగించినట్లు తండావాసులు తెలిపారు. లాల్ సింగ్‌కు ముగ్గురు బిడ్డలు, ఒక కుమారుడు ఉన్నారు. ఒక కుమార్తె వివాహం జరిగిందని తండావాసులు పేర్కొన్నారు. క్రైమ్ పిట్లం మండలంలో చోటుచేసుకుందని, కాబట్టి ఈ కేసును అక్కడికి బదిలీ చేసినట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

పాన్ ఇండియా ఐకాన్ టీచర్-2024గా కామారెడ్డి జిల్లా ఉపాధ్యాయుడు ఎంపిక

- గణిత శాస్త్ర రంగానికి విశేష కృషి చేస్తున్నందుకు ఈ అత్యున్నత పురస్కారం



పురస్కారం అందుకుంటున్న విజయగిరి రామకృష్ణ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాకు చెందిన గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు విజయగిరి రామకృష్ణ పాన్ ఇండియా ఐకాన్ టీచర్ అవార్డు అందుకున్నారు. ఆదివారం గుంటూరులోని కేనేడి నెక్స్ జన్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఈ అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. జి.ఎస్.ఎ. యూనివర్సిటీ డైరెక్టర్లు, ఎడ్జ్ రూమ్ ఇండిపెండెంట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్, జేమ్స్ అకాడమీ సంస్థలు, డీ.సీ.బీ. బ్యాంక్, వివిధ ఉపాధ్యాయుల సంఘాల ఆధ్వర్యంలో దేశంలోని అత్యుత్తమ ఉపాధ్యాయుల జాబితా తయారుచేసి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన రామకృష్ణకు ఈ పాన్ ఇండియా ఐకాన్ టీచర్ -2024 అవార్డు కూడా దక్కడం నిజంగా జిల్లాకు గర్వ కారణం. ఈ కార్యక్రమంలో లండన్ కు చెందిన ప్రముఖ వైద్యులు శ్రీ హరి, డాక్టర్ గోపాల్, అధ్యక్షులు అనిల్ కుమార్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి కమిటీ భూమిని కాపాడాలి

నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణంలోని నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంకు సమీపంలో గతంలో గ్రామ అభివృద్ధి కమిటీ కొనుగోలు చేసిన భూమిని కాపాడాలని అఖిలపక్ష నాయకులు తీర్మానించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గతంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అప్పటి సర్పంచ్, పిడిసి అధ్యక్షులు వెంకటేశం, ఉప సర్పంచ్ దయాకర్ రెడ్డి, విడిసి క్యాషియర్ నరసింహారెడ్డిలు 10 గుంటల స్థలాన్ని కొనుగోలు చేశారు. ఆ స్థలంలో రోడ్లు భవనాల అతిథి గృహాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు, దానికి అప్పటి మంత్రి, ప్రస్తుత ప్రభుత్వ సలహాదారు షబీర్ అలీ, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ వీడీసీ సభ్యులకు రోడ్లు భవనాల అతిథి గృహాన్ని నిర్మించేందుకు అంగీకరించారు.



మాట్లాడుతున్న పలువురు

ప్రస్తుతం ఆ స్థలాన్ని కొందరు చదను చేశారు. గ్రామ అభివృద్ధి కమిటీకి సం బంధించిన భూమి విషయంలో సర్వే నంబర్ 1019 ని పూర్తి సర్వే చేసేంత వరకు ఎవరు కూడా అట్టి స్థలంలో ఎలాంటి ఫెన్సింగ్ పనులను చెపట్టవ ద్దని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అఖిలపక్ష నాయకులు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పం చులు తునికి వేణు, పెద్ద బచ్చాగారి నరసింహారెడ్డి, నాయకులు మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లింబాద్రి, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ భూమయ్య, మాజీ ఉపసర్పంచ్ దయాకర్ రెడ్డి, అఖిలపక్ష నాయకులు మోహన్‌రెడ్డి, ప్రభాకర్, సుబ్బారావు, చలపతి, రామ చంద్రం, లక్ష్మణ్, సాయిలు, మల్లేశం తదితరులు ఉన్నారు.

షబ్బీర్ అలీ ఫౌండేషన్‌కి

తలసేమియా సికిల్ సెల్ పురస్కారం

నవతెలంగాణ-కామారెడ్డి

తలసేమియా చిన్నారుల కోసం షబ్బీర్ అలీ జన్మదిన సందర్భంగా 2023, 2024 సంవత్సరాలలో మెగా రక్తదాన శిబిరాలను తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం నిర్వహించి, 609 యూనిట్ల రక్తాన్ని అందజేసినందుకు గాను తలసేమియా సికిల్ సెల్ సొసైటీ హైదరాబాద్ వారు అందజేసిన పురస్కారాన్ని షబ్బీర్ అలీ ఫౌండేషన్ నిర్వాహకులు, యువజన కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్‌కు ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ.. తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ప్రతి 15 రోజులకు యూనిట్ రక్తం అవసరం ఉంటుందని అలాంటి చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని షబ్బీర్ అలీ ఫౌండేషన్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం ఇలాంటి మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్, ఉపాధ్యక్షులు జమీల్, సలహాదారులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



పురస్కారాన్ని అందుకుంటున్న మహమ్మద్ ఇలియాస్

ఎస్సైకి సన్మానం




ఎస్సైని సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండల కేంద్రం లోని పోలీసు స్టేషన్ లో ఎస్సై ఆంజనేయులును కొనాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరుట్ల రాజు, ఉపాధ్యక్షులు మెదుడుల సాగర్ గౌడ్, నాయకులు శాలువాతో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో శాంతి భద్రత లకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు ఎల్లా మహేందర్, చెప్యాల లక్ష్మీపతి, అరుట్ల రమేష్ పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబానికి చెక్కు అందజేత



చెక్‌ను అందజేస్తున్న పలువురు

నవతెలంగాణలి-బిచ్కుంద

బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన గోనెలాలయ్య 18 సంవత్సరాల పాటు వివిధ పత్రికల్లో పని చేస్తూ జర్నలిస్టుగా సేవలందించినారు. గత జనవరి నెలలో గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టి యు డబ్ల్యు జె రాష్ట్ర అధ్యక్షులు (ఐ జెయూ) విరహత్ అలీ, సమాచార శాఖ కామిషనర్ చేతుల మీదుగా లక్ష రూపాయల చెక్‌ను మృతి చెందిన జర్నలిస్టు గోనెలాలయ్య సతీమణి గోనెగంగమనికి అందజేశారు. ఆర్థిక సహాయంతో పాటు ఐదు సంవత్సరాల పాటు నెల నెల పెన్షన్ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఇద్దరు పిల్లలకు స్కాలర్ షిప్ సహాయం అందిస్తామని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యు జె రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లతీఫ్, జిల్లా సహాయ కార్యదర్శి వీరన్న, సీనియర్ జర్నలిస్ట్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతికి బయలుదేరిన భజన మండలి

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట మండలం సద్గురు భజన మండలి సభ్యులు ఆదివారం తిరుపతి బయలుదేరారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆదేశానుసారం వారి పిలుపుమేరకు రెండు రోజులపాటు భజన కార్యక్రమాలు తిరుమల తిరుపతి దేవస్థానములు సద్గురు భజన మండలి సభ్యులకు పిలుపునివ్వడంతో భజన మండలి బృందం సభ్యులు బయలుదేరారు. తరలిన వారిలో మండలి అధ్యక్షులు విశ్వనాథం, అల్లూరి ఊశయ్య, అంజయ్య, కృష్ణమూర్తి, సాయిలుతో పాటు 20 మంది సభ్యులు బయలుదేరారు.

నవ తెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
సోమవారం | సెప్టెంబర్ 09, 2024 | www.navatelangana.com

మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన వేణుగోపాల్ యాదవ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు గా నియమితులైన బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను టీపీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం తన నివాసంలో మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ... మహేష్ కుమార్ గౌడ్ అధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకుపోయే విధంగా కృషి జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి తోడుగా ఉండి మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను, ప్రజలను చైతన్య పరిచే విధంగా నిర్ణయాలు తీసుకుంటారన్నారు. ప్రజాపాలన ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి నూతన అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందు సాగుతుందని తెలిపారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్ఐ

నవతెలంగాణ-ముప్కాల్

ప్రశాంతత వాతావరణంలో శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని ముప్కాల్ ఎస్ఐ వి.రజినీకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులు తమ తమ పేర్లను ఆన్ లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్ లైన్ లో నమోదు చేసుకోవడం వల్ల నిర్వాహకులకు నిమజ్జన సమయంలో భద్రత కల్పించడం సులువుగా ఉంటుందని అన్నారు. ఆన్ లైన్ లింక్ ఓపెన్ కోసం ఈ కింది వెబ్సైట్ ను https://police-portal.tspolice.gov సంప్రదించాలని వెల్లడించారు. ఆన్ లైన్ లో నమోదు చేసుకున్న వెంటనే ఒక ఒక కాపీని స్థానిక పోలీస్ స్టేషన్లో అందజేయాలని తెలిపారు. వినాయక నిర్వాహకులు ఇట్టి విషయాన్ని గ్రహించాలని కోరారు.

నేడు సాయిబాబా మందిరంలో కొబ్బరి చిప్పల వేలం

నవతెలంగాణ- నిజామాబాద్ రూరల్

మాధవ నగర్‌లోని సాయి బాబా మందిరంలో కొట్టిన కొబ్బరి చిప్పల వేలం నిర్వహించనున్నట్టు ఆయన ఈవో రవీందర్ గుప్తా ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. రెండు సంవత్సరాల వరకు పోగు చేసుకొనేందుకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.ఉత్సాహవంతమైన భక్తులు, వ్యాపారస్తులు ఐదు వేల రూపాయలు సొమ్ము చెల్లించి ఈ బహిరంగ వేలంలో పాల్గొనాలని తెలిపారు.

క్రీడాకారులకు కబడ్డీ పోటీలు



పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు, నిర్వాహకులు

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఉమ్మడి బాల్కొండ మండల కబడ్డీ పోటీలను నిర్వహించారు. మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో అండర్-14 బాలికల ఒక్కరోజు కబడ్డీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్సై రజినీకాంత్ పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు. ముప్కాల్, మెండోర, బాల్కొండ మండలాల క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పోటీలు చేపట్టినట్లు పిడి రాజ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు, వ్యాయమ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు..

మోపాల్‌లో గ్రామ దేవతల పండుగ



బోనాలతో వెళ్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలో ఆదివారం గ్రామ దేవతల ఖుషి పండుగ నిర్వహించారు. గ్రామ ప్రజలందరిని చల్లగా చూడాలని గ్రామ దేవతలకు మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు నవీన్, భూమా రెడ్డి, జనార్ధన్ ఉన్నారు.

సేవచేయడం ఆనందాన్నిచ్చింది

మాజీ సర్పంచ్ కూరెళ్ల శ్రీధర్



పాఠశాలకు అందజేస్తున్న గ్రీన్‌బోర్డు

నవతెలంగాణ-ఎడపల్లి

గ్రామస్తులకు ఐదేళ్ళ సేవ చేయడం తనకెంతో ఆనందాన్నిచ్చిందని వడ్డేపల్లి తాజా మాజీ సర్పంచ్ కూరెళ్ళ శ్రీధర్ అన్నారు. మండలం వడ్డేపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్, బీజేపీ బోధన్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ళ శ్రీధర్ జన్మదిన వేడుకలు మండల జేఈపి బీజేపీ ఆధ్వర్యంలో జానకంపేట గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సీట్ల పంపిణీ చేశారు. అంతకు ముందు జానకంపేటలో లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎడపల్లి బీజేపీ అధ్యక్షులు, పోచారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల ఇంద్రకరణ్ మాట్లాడారు. పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు 60 వేల రూపాయలతో గ్రీన్ (ఆకుపచ్చ) బోర్డులను అందించారన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పూర్వ విద్యార్థుల సహాయం



నవతెలంగాణ-బోధన్

వారం రోజుల క్రితం సాలురా మండల కేంద్రానికి చెందిన పోతుగంటి వీరయ్య నివాసం సిలెండర పేలి దగ్ధం అయింది. వారు కట్టుబట్టలతో బయట పడ్డారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో గ్రామస్థులు పలువురు వారికి ఆదుకున్నారు. ఆదివారం సాలూర జడ్పీహెఎస్ పూర్వవిద్యార్థులు వారికి ఆర్థికసహాయం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సవిత,యువకులు సంజీవ్, విరేషం, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్రోహుల గుండెల్లో నిద్రించిన కాళోజి

- జిల్లాతో కాళోజీకి అనుబంధం
- నేడు కాళోజి జయంతి

నవతెలంగాణ-ఆర్మూర్

అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు.. ఏ పార్టీ వాడో చూడు.... ఎన్నుకుంటే వెలగబెట్టడం కాదు.. ఇప్పటిదాకా ఏం చేశాడో చూడు ...పెట్టుకున్న టోపీ కాదు ..పెట్టిన టోపీ చూడు... అని ఎన్నికల తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండడం కోసం కాళోజి నారాయణరావు రాసిన కవిత ఇది. నేడు ప్రజా కవి కాళోజి జయంతి సందర్భంగా తెలంగాణ భాష దినోత్సవం నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా కాళోజి బాల్యం.... ఆయన చేసిన పోరాటాలు ...జిల్లాతో కాళోజి కి అనుబంధం పై నవ తెలంగాణ కథనం...

కాళోజి బాల్యం...

19 14 సెప్టెంబర్ 9 కర్ణాటకలోని బీజాపూర్ జిల్లాలో కాలోజి నారాయణరావు జన్మించారు .తండ్రి రంగారావు తల్లి రమాబాయి పూర్వీకులు మహారాష్ట్ర నుంచి వచ్చి తెలంగాణలో స్థిరపడ్డారు. కాళోజి రెండేళ్లప్పుడే వాళ్ల కుటుంబం వరంగల్లోని మాడికొండలో స్థిరపడింది హైదరాబాదులో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. కాలోజీ ప్రజలకు ఏది ఆటంకంగా ఉన్న దానిని అక్షరాలతో మాటలతో ఖండిస్తూ వచ్చారు. నైజాం ప్రభువుపై తిరగబడి సమన్వయ పాలన దక్కాలి అన్నదే ఆయన ఆశయం. తెలంగాణ కోసం విద్రోహుల గుండెల్లో నిద్రించి ప్రజల మనిషి అయ్యాడు హైదరాబాద్ విమోచన ఉద్యమంలో కాలోజీది ప్రత్యేక శైలి..

జైలు జీవితం..

బూటకపు ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా పౌరహక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాడి వామపక్ష ఉద్యమ రూపంలో చేసే హింసను వ్యతిరేకించారు. హింస ఏ రూపంలో ఉన్న తప్పేనని గట్టిగా చెప్పేవారు. ఏదో ఒక పేరుతో ప్రజల ప్రాణాలు తీయడం అంగీకరించలేక పోయేవారు. స్వతంత్ర భారతదేశ పూర్తి ప్రజాస్వామికంగా మారకపోతే ఏ రాజ్యమైన ఒకటేనంటూ ప్రజల్లో ప్రజాస్వామిక భావాలు నాటేందుకు కృషి చేశారు. 23 ఏళ్ల వయసులోనే స్టేట్ కాంగ్రెస్ పిలుపు మేరకు కాళోజి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. 19 37 లో నిజామాబాద్ ఆంధ్ర మహాసభల్లో పాల్గొన్నది మొదలు 6:30 దశాబ్దాల పాటు నిరంతరం ప్రజాక్షేత్రంలో పీడితుల వైపు నిలబడ్డ గొంతుక దిక్కార పతాక కాళోజి. 1939 ఫిబ్రవరి 8 నుంచి 11 వరకు వరంగల్ సెంట్రల్ జైల్లో నాలుగు రోజులు విచారణ ఖైదీగా మొదటిసారి జైలు శిక్ష అనుభవించారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమం, 1947లో జాతీయ ఉద్యమంలో పాల్గొనేందుకు జైలు జీవితం గడిపారు.



పుటుక
నీది..
చావు
నీది..
బ్రతుకంతా
దేశానిది!!

హైదరాబాద్ సంస్థానం విలీనం తరువాత 1948 సెప్టెంబర్ 26న జైలు నుంచి విడుదలయ్యారు. తర్వాత కాళోజి ప్రత్యేక తెలంగాణ కోసం పరితపించారు.

అందుకున్న పురస్కారాలు...

1968లో జీవన గీత రచనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తమ అనువాద రచన అవార్డును అందజేసి సత్కరించింది. భారత ప్రభుత్వం 1972 లో కాలోజీని స్వతంత్ర సమరయోధుడిగా సన్మానించింది బూర్గుల రామకృష్ణారావు మెమోరియల్ అవార్డు ప్రపంచ తెలుగు మహాసభలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సన్మానం అందుకున్నారు. 1992లో పద్మ విభజిషన్ పురస్కారం లభించింది కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ 1992లో లభించింది.

విత్తనం చెట్టై ఫలవంతమవుతుంది...

ఇదిగో గింజలు రాలిపోతున్నంత మాత్రాన పిట్టనోట... ఆ పిట్ట గద్ద నోట పడి నేల రాలినంత మాత్రాన జీవితం ముగిసినట్లు కాదు.. అక్కడ విత్తనం చెట్టై ఫలవంతమవుతుంది అన్న కాళోజి 2002 నవంబర్ 13న కన్నుమూశారు. తన శరీరాన్ని వరంగల్ మెడికల్ కాలేజీకి అందించారు. ఆయన సేవలకు గుర్తుగా గత ప్రభుత్వం సెప్టెంబర్ 9వ తేదీని తెలంగాణ భాష దినోత్సవంగా జరుపుతోంది .

ఇందూరుకు కాళోజీతో అనుబంధం...

ఇందూరు భారతి తెలుగు రచయితల సమైక్య ప్రజా రచయితల సంఘం సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన సాహితీ సదస్సులకు కాళోజి నారాయణరావు నిజామాబాద్‌కు వచ్చారు. తిలక్ గార్డెన్‌లో నిర్వహించిన సాహితీ సమ్మేళనంలో ఆయన వక్తగా హాజరై ప్రసంగించారు. ఇందూరు భారతి వారు 1986లో తెలుగు అకాడమీ సౌజన్యంతో గీతా భవన్ లో మూడు రోజులపాటు సాహిత్య కార్యక్రమాలను నిర్వహించారు. కాలోజీ, దాశరథి, బెజవాడ, గోపాలరెడ్డి, ఇంద్రగంటి శ్రీకాంత శర్మ, రంగనాయకమ్మ తదితరులు హాజరయ్యారు.

కాళోజి యాదిలో ఇందూరు సాహిత్యం...

కాళోజి నారాయణ రావుకు తెలంగాణ భాష యాస కోసం ఇందూరు జిల్లాకు చెందిన పలువురు సాహితివేత్తలు కృషి ఎంతో ఉంది. జిల్లాలకు సరిహద్దులుగా ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలతో పాటు బోధన్, బిచ్కుంద, జుక్కల్ మండలాల్లోని ప్రజల భాషపై మరాఠీ, కన్నడ భాష పదాల ప్రభావం కనిపిస్తుంది. వకారం లోపించడం ఉంటుంది. మాటల్లో వద్దన్నా అనేదానికి అద్దన్న ... అక్కడ ఆడ.... వడ్లు, ఆడు ...తెచ్చితి, తెస్తీ.. కడియాలు, కడేలు, నిత్యం,, నిత్తే అని అంటుంటారు. జిల్లాకు చెందిన రచయితలు కవులు ఎనిశెట్టి శంకర్, సిహెచ్ మధు, నాలేశ్వరం శంకరం తదితరులకు అఖిలభారత విప్లవ సాంస్కృతిక వేదికపై హైదరాబాదులో పరిచయం ఏర్పడింది. .2002లో తెలంగాణ రచయితల సంఘం జిల్లా ప్రతినిధిగా శంకర్ మొదటి మహాసభలను ఏర్పాటు చేశారు.

ఎందరికో ఆదర్శం...

గడ్డం మధు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, మగ్గిడి



జిల్లాలోని రచయితలు, కవులు, మేధావులకు కాళోజి రచనలు స్ఫూర్తిదాయకం. నేడు విద్యార్థిని విద్యార్థులు సైతం కాళోజి నారాయణరావు రాసిన రచనలను చదవాలి.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్/మోపాల్

నూతనంగా రాష్ట్ర కాంగ్రెస్ రథసారథిగా నియమింపబడిన జిల్లా నాయకుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి శనివారం కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి, ఆర్మూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జీవన్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మజీద్ తదితరులు మహేష్ కుమార్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు.



కంఠేశ్వర్: మహేష్‌కుమార్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేసిన నాయకులు

మోపాల్:నూతన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌ను నిజామాబాద్ జిల్లా గిరిజన మరియుఆదివాసీ చైర్మన్ కేతావత్ యాదగిరి నాయక్ కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు నాయకులు శేఖర్ గౌడ్, బి.రవి కుమార్ ఎస్టీ సెల్ మండల్ నాయకుడు, బి.దేవిదాస్ సొసైటీ డైరెక్టర్ , వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పిసిసి అధ్యక్షుని ప్రమాణ స్వీకారానికి రావాలి

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి

కంఠేశ్వర్:నూతనంగా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమింపబడిన మహేష్ కుమార్ గౌడ్ ఈనెల 15న హైదరాబాద్ లోని గాంధీ భవన్ నందు భాధ్యతలు స్వీకరించడం జరుగుతుందని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆదివారం తెలిపారు. జిల్లా వాస్తవ్యుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

పాన్ ఇండియా ఐకానిక్ అవార్డు అందుకున్న ఏర్గట్ల ఉపాధ్యాయుడు



అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-ఏర్గట్ల

గుంటూరులోని ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో,"కెన్నేడి నెక్స్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్స్, అవార్డ్ సెర్మనీలో ఏర్గట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు గాండ్ల రాజశేఖర్ అవార్డును అందుకున్నారు. 2024 సంవత్సరానికి గాను,పాన్ ఇండియా ఐకానిక్ అవార్డు అందుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు కృపాచారి తెలిపారు. అవార్డును అందుకున్న రాజశేఖర్ మాట్లాడుతూ... కాన్ఫరెన్స్ లో వివిధ రాష్ట్రాలకు చెందిన ఉపాధ్యాయులను కలుసుకుని, అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

నిరుపేద దళితులకు రిజర్వేషన్ ఫలాలు అందడం లేదు

- దళిత వికాస సమితి

రాష్ట్ర అధ్యక్షులు కిన్నెర సిద్ధార్థ

నవతెలంగాణ-ఆర్మూర్

ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానం అమలు చేయకపోవడం వల్ల నిరుపేద దళితులకు ఎస్సీ రిజర్వేషన్ ఫలితాలు అందడం లేదని దళిత వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు కిన్నెర సిద్ధార్థ అన్నారు. సెప్టెంబర్ 1న ఆదిలాబాద్ పట్టణంలో ప్రారంభమైన దళిత సమన్వయ పాదయాత్ర ఆదివారం మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి దళితవాడకు చేరుకున్నది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానం అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేయాలని, గత 70 సంవత్సరాలుగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అమలవుతున్న ఎస్సీ రిజర్వేషన్లలో మూడు శాతం సంపన్న ఎస్సీ వర్గమే ఫలాలు పొందుతున్నారని అన్నారు. బిసి రిజర్వేషన్లలో ఆరు లక్షల ఆదాయం మించితే, ఓసీల్లో ఎనిమిది లక్షలు ఆదాయం మించితే క్రిమిలేయర్ విధానం అమలు చేస్తున్నారన్నారు. ఎస్సీల్లో మాత్రం ఆర్థిక పరిమితి విధించకపోవడం వల్ల కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ఐఏఎస్ ఐపీఎస్ అధికారుల విలువలకు కూడా ఎస్సీ రిజర్వేషన్లు వర్తిస్తుండడం వల్ల ఇప్పటివరకు ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు అందని దళిత పేదలు వీరితో పోటీ పడలేక రిజర్వేషన్ ఫలాలు పొందలేక పోతున్నారని తెలిపారు. ,ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్ల గంగాధర్, పెద్ద సాయన్న, శేఖర్, గంగాధర్, గజ్జల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయాన్ని సరిచేసేందుకు చర్యలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



కొట్టేసిన తీగలపైగల చెట్ల కొమ్మలు

మండల కేంద్రంలో తరచు నెలకొంటున్న విద్యుత్ అంతరాయాన్ని సరి చేసేందుకు స్థానిక గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం చర్యలు చేపట్టారు. గ్రామ శివారులోని శుక్రవారం దేవి గుడి నుండి టెలిఫోన్ బీడీ కంపెనీ వరకు ఉన్న విద్యుత్ తీగలపై ఉన్న చెట్ల కొమ్మలతో గ్రామంలో తరచు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు రావడం ద్వారా గాలి వీచిన ప్రతిసారి గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. దీంతో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కూలీలను పెట్టి విద్యుత్ తీగలపై ఉన్న చెట్ల కొమ్మలను తొలగింపజేశారు. అదేవిధంగా శ్మశాన వాటికకు వెళ్లే దారిలో కూడా విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను కూడా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కొట్టి వేయించినట్లు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు భోగ రామస్వామి తెలిపారు.

సాటాపూర్‌లో దొడ్డి మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-రెంజల్



మండలం లోని సాటాపూర్ ప్రధాన రోడ్డు పక్కన ఉన్న దొడ్డి మైసమ్మ ఆలయం చిరుజల్లులకే నీటిలో మునిగి పోవడంతో గ్రామస్తుల సహాయ సహకారాలతో పున:పతిష్టాపన చేసినట్టు రామాలయ కమిటీ చైర్మన్ లచ్చే వార్ నితిన్ తెలిపారు. ఈ ప్రతిష్టాపన కాంగ్రెస్ నాయకులు అంతి రెడ్డి రాజిరెడ్డి సమక్షంలో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. మైసమ్మతల్లి గద్దె నిర్మాణాన్ని చేపట్టి పునశ నిర్మాణం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కంఠం గంగారాం, కురుమే సాయిలు, గోపికృష్ణ, డైరెక్టర్ సాయిలు, రెంజల్ మండల ఉపాధ్యక్షులు చిన్నోళ్ల రాకేష్, కనకం రాజు, గోసం చిన్న రాజు, హరి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల్లో కెల్లా గొప్పది

- ఏసీపీ బసవరెడ్డి
- ప్రైవేటు స్కూల్స్ ఆధ్వర్యంలో ఘనంగాఉపాధ్యాయ దినోత్సవం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్‌లో గల జి.ఆర్ గార్డెన్ లో ఆదివారం మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏసిపి బసవ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వెలికి తీసి వారిని చదువులోనే కాకుండా క్రమశిక్షణయుతమైన పౌరునిగా తీర్చిదిద్దాలని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల్లో కెల్లా గొప్పదని, దానిని వ్యాపార దృక్పథంతో చూడకూడదని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అధిక శాతం రాణిస్తున్నారని తెలిపారు. దానికి కారణం నిబద్ధత గల ఉపాధ్యాయులు ఉండడంతో పాటు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు సమకూరుస్తున్నా రని అన్నారు. ప్రఖ్యాత శిక్షకులు శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులకు బోధన అంశాలపై మెలకువలను నేర్పించారు. ప్రైవేట్ పాఠశాలల నుండి సుమారు 40 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి వారిని ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో రాష్ట్ర స్పోక్స్ పర్సన్ జయసింహ గౌడ్ జిల్లా అధ్యక్షుడు నిత్యానందం ఆర్మూర్ మండల ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు భరత్ చంద్ర మల్లయ్య కార్యదర్శి ప్రవీణ్ లోటస్, కోశాధికారి స్కాలర్స్ వేణు కార్యక్రమా కన్వీనర్ మానస గణేష్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంతి గంగారెడ్డి రాష్ట్ర ఎలక్షన్ కమిటీ మెంబర్ భాషిత సుందర్ కమిటీ మెంబర్ జెంటిల్ కిడ్స్ ప్రకాష్ జిల్లా కార్యదర్శి అరుణ్ జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు, మండల ప్రైవేట్ స్కూల్స్ పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న ఏసీపీ

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి, ఈదురుగాలులకు మొక్కజొన్న పంట కుంగి నేలకొరగడంతో రైతులు పంటను చూసి బాధతో కృంగిపోయారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నారు. భీంగల్ మండలంలోని చెంగల్, బడా భీంగల్, పురాని పెట్, బెజ్జోరా, జాగిర్యాల్ గ్రామాల్లో సాగు చేస్తున్న రైతులు పసుల రాకేష్, కల్లెడ అశోక్, తక్కురి భూమేశ్వర్, రాంరెడ్డి, భూమేశ్వర్, తదితర రైతులకు సంబంధించిన మొక్కజొన్న పంటలు ఈదురుగాలులకు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం నష్టపోయిన పంటను పరిశీలించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఇమ్మడి గోపి


సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా నిజామాబాద్‌కు చెందిన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే అధ్యక్షుడిగా నియమించడంతో హర్షం వ్యక్తం చేస్తూ ధర్పల్లి మాజీ ఎంపీపీ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇమ్మడి గోపి ముదిరాజ్ ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘ నంగా సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకుడు లౌద్య మహిపాల్, నాయకులు, తదితరులు ఉన్నారు.

మీ సేవలో మాయాజాలం..?

- డబ్బులు ఎక్కువ కొట్టు.. సర్టిఫికెట్ పట్టు...
- షాంక్షన్ ఒకరికి, నిర్వహణ మరొకరు
- అంతా తెలిసిన డోంట్ కేర్..



నవతెలంగాణ-డిచ్‌పల్లి

మీ సేవ సెంటర్లలో మాయాజాలం ఎప్పటి నుండో వస్తుంది. ఎంత మొత్తం లో డబ్బులు ఎక్కువ కొడితే అంత తొందరగా సర్టిఫికెట్ పట్టు అన్న చందంగా తయారైంది వ్యవస్థ. ఇదే కాకుండా మీ సేవ సెంటర్లు షాంక్షన్ ఒకరికి అవ్వగా, నిర్వహణ మరొకరు చేస్తూ వ్యాపారంగా సాగుతుంది. అంతా తెలిసిన రెవెన్యూ డోంట్ కేర్ అన్నట్టు వ్యవహరిస్తున్నారనే చర్చా లేక పోలేదు. డిచ్ పల్లి, ఇందల్‌వాయి మండలాల్లో మీ సేవ సెంటర్లలో రోజురోజుకు అక్రమాలు ఎక్కువవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నా యి. మీ సేవా సెంటర్ల నిర్వాహకులు సిండికేట్‌గా మారి భారీగా డబ్బులు దండుకుంటు న్నారు. మీ సేవ సెంటర్ల నుండి అనేక రకాల సర్టిఫికెట్లను జారి అవుతుంటాయి. ప్రతి సరిఫికెట్‌కు ప్రభుత్వం ముందస్తుగా లాబ్దిదారుడు ఎంత మొత్తంలో రుసుం చెల్లించాలి.. సర్టిఫికెట్ కాల వ్యవ ధిని నిర్ణయించింది.దానికి సంబంధించిన సర్టిఫికెట్ల వారీ గా ఎంత రుసుం, ఎన్ని రోజులు అనేది ఫ్లెక్సీ తయారు చేయించి మీ సేవ సెంటర్లో గోడకు పెట్టించాలని నిబంధన ఉంది.

కాలేజీలు, స్కూళ్ల రీఓపెన్ అయిన కారణంగా విద్యార్థులు వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం క్యూ కడుతున్నారు. విద్యార్థులు ఎక్కువ మొత్తం లో కులం, ఆదాయం, రెసిడెన్సీ, నాన్ అవైలెబుల్ సర్టిఫికెట్లతో పాటు ఫ్యామిలీ మెంబర్, అగ్రికల్చర్ సర్టిఫికెట్లు ఇతరత్రా ఎన్నో రకాల సేవలను మీసేవ కేంద్రాల ద్వారానే ప్రజలకు అందుబాటులో పెట్టారు. సమయానుసారం సర్టిఫికెట్లకు భలే డిమాండ్ కూడా వస్తుంది. కుల, ఆదాయం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ల జారీ కోసం ప్రభుత్వ రుసుం 45 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఇదే అదునుగా భావించిన మీ సేవ కేంద్రాల నిర్వాహకులు 80 నుండి 100 రూపాయలు దోచుకుంటున్నారని పలువురు పేర్కొంటున్నారు. అదే సర్టిఫికెట్ ఒకే రోజులో కావాలంటే 500 రూపాయల వరకు ముక్కు పిండి వసూల్ చేసి సమయాని కంటే ముందే చేతిలో పెడుతున్నట్లు తెలిసింది.

దీంతో విద్యార్థులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక, చెబితే సర్టిఫికెట్ ఇవ్వరేమో నన్న బయం తో అడిగినంత ఇస్తున్నట్లు విలేకరుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి సర్టిఫికెట్ కు 100 నుండి 150రూపాయలు వసూలు చేస్తున్నారు. వివిధ రకాల సర్టిఫికెట్లు దరఖాస్తు ఫారంలో దరఖాస్తు దారులు లేకున్నా వీరే సంతకాలు చేసి మరి దరఖాస్తు చేసి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తమకు ఎల్లవేళల అందుబాటులో ఉండే అధికారులకు మచ్చిగా చేసుకొని ఆగమేఘాల మీద చెప్పిన సమయంకంటే ముందే సర్టిఫికెట్ రెడీ చేసి పెట్టుకుంటున్నట్లు పలువురు తెలిపారు. కొన్ని సెంటర్లలో మీ సేవ యజమాని లేకున్నా వేరే వారికి లాగిన్ ఇచ్చి కమిషన్ల రూపంలో ప్రతి నెల కమిషన్‌గా డబ్బులు తీసుకుంటున్నట్లు తెలిసింది. కొన్ని సెంటర్లు మంజూరైన గ్రామాల్లో కాకుండా వేరే గ్రామంలో ఏర్పాటు చేసి మీ సేవ కేంద్రాలను నడుపుతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. వివిధ సర్టిఫికెట్ల కోసం అవసరమైన నోటరీలను 100కు విక్రయించవలసి ఉండగా 250 రూపాయలకు అమ్ముతున్నారు. ఇదంతా తతంగం తహసీల్దార్ కార్యాలయ అధికారులకు తెలియనిది కాదు. కానీ ఎప్పుడైనా ఏదైనా ఫిర్యాదు వచ్చినప్పుడే పైఅధికారి తాము చర్యలు చేపడతామని సమాధానం ఇవ్వడం తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లోటుపాటు జరిగినప్పుడు పిలిపించుకొని వారికి హెచ్చరిక చేస్తూ వదిలి వేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. సెల్ఫ్ లాగిన్ లో ఎవరికి వారే కావాల్సిన సర్టిఫికెట్ నెలకు ఒకటి చొప్పున దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. సెల్ఫ్ లాగిన్‌లో దరఖాస్తు చేసుకుని సర్టిఫికెట్ కోసం మీ సేవ కేంద్రాల వద్దకు వెళితే సర్టిఫికెట్ ప్రింట్ చేసి ఇవ్వడం లేదని, మా దగ్గర దరఖాస్తు చేస్తేనే ప్రింట్ ఇస్తామని చెబుతున్నారని సెల్ఫ్ లాగిన్ దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అధిక డబ్బులు వసూల్ చేస్తున్న మీ సేవ కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. మీ సేవ సెంటర్ నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించడమే కాకుండా అప్పుడప్పుడు మీ సేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ ఉన్న దరఖాస్తుదారులతో మాట్లాడితే అన్ని వెలుగులోకి వస్తాయని పలువురు అభిప్రాయాలను వ్యక్తపరిచారు. కొందరు మీ సేవ కేంద్రాల నిర్వహకులకు అధికారులతో ఉన్న కమిషన్ బంధాలే చర్యలు తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నాయనే చర్చ వినబడుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎంత రుసుం ఉందో అంతే వసూలు చేయాలని ఆదేశాలను జారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఊరేగింపు మార్గం పరిశీలన

- మిలాద్-ఉన్-నబీ ర్యాలీ నేపథ్యంలో..


మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలో నిర్వహించే మిలాద్-ఉన్-నబీ ఊరేగింపుగా ఖిల్లా రోడ్డు నుంచి వెళ్ళే మార్గంలో ఆదివారం ఉదయం మున్సిపల్ కమిషనర్ మకరంద్ పర్యటించారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 16న మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించాలని మిలాద్ కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు నగరంలో ర్యాలీగా వెళ్ళే మార్గాలను పర్యటించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని ఊరేగింపు మార్గాలు స్పష్టంగా ఉండేలా, నిర్ణయించిన రూట్లో నుంచే ఊరేగింపు జరగేలా మత పెద్దలు, నిర్వాహకులతో పర్యటించి సమీక్షించారు. ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ సిబ్బంది చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సానిటేషన్ అధికారులు, ఎంఐఎం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలు పూడ్చివేత


గుంతను పూడుస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

మల్కాపూర్ తండా గ్రామ బంజారా యువకులు ఒక బందంగా ఏర్పడి నిజామాబాద్ నుండి బాన్సువాడ వెళ్లే మల్లారం గండిలో గుంతలను పూడ్చివేశారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ఎటువంటి స్పందన లేకపోవడంతో వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా మారింది. దీంతో మల్కాపూర్ తండా యువకులు ముందుకు వచ్చి రోడ్డు ఇరువైపులా ఉన్న మట్టిలను తీసి గుంతలలో వేశారు. కార్యక్రమంలో బానోత్ శ్రీనివాస్, ధరమ్ సింగ్, లక్ష్మణ్, శ్రీనివాస్ అంబర్ సింగ్, సురేష్, దశరథ్, బానోత్ గోపాల్, సుమన్ తదితరులు ఉన్నారు.

ఎన్నారై పాలసీ ప్రక్రియను వేగవంతం చేయాలి

- టీపీసీసీ ఎన్నారై సెల్ ప్రతినిధి బృందం


పుష్పగుచ్ఛం అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

గల్ఫ్ సంక్షేమ బోర్డు, ఎన్నారై పాలసీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని టీపీసీసీ ఎన్నారై సెల్ ప్రతినిధి బృందం ఆదివారం సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేసినట్లు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పి వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి, టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా.బీఎం వినోద్ కుమార్, గల్ఫ్ జెఏసి నాయకులు మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు, వేం నరేందర్‌రెడ్డి చర్చించారు. త్వరలో గల్ఫ్ ప్రభావిత ప్రాంతాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఇంచార్జిలతో ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తుందని వేం నరేందర్ రెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 17లోగా గల్ఫ్ సంక్షేమంపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

రైతులకు పాసుబుక్కులు అందజేత


చెక్కులు అందజేస్తున్న మారగంగారెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని అంకాపూర్ కోపరేటివ్ సొసైటీలో రుణమాఫీ అయిన రైతులకు కొత్త రుణ సౌకర్యం కల్పిస్తూ కేసిసి పాసు బుక్కులను తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి ఆదివారం అందజేశారు. అంకాపూర్ కోపరేటివ్ వైస్ చైర్మన్ నవీన్ రెడ్డి, సీఈఓ శ్యామ్, డైరెక్ట ర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఇఫ్కో డైరెక్టర్ అయిన సందర్భంగా సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది ఘనంగా సన్మానించారు.

మావోయిస్టు స్మారక స్థూపాన్ని ఢీకొన్న లారీ



నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రంలో సుమారు 30 సంవత్సరాల క్రితం మావోయిస్టు నేత దేవన్న స్మారకార్థం నిర్మించిన అమరవీరుల స్థూపాన్ని లారీ ఢీకొనడంతో స్థూపానికి చుట్టూ... పగుళ్ళు ఏర్పడి పడిపోయే పరిస్థితి నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం రాత్రి 11 గంటల సమయంలో మద్యం మత్తులో లారీ డ్రైవర్ తాళ్ళ రాంపూర్ నుండి ఏర్గట్ల స్థూపం వద్దకు రాగానే వెనుక నుండి స్థూపాన్ని లారీతో బలంగా గుద్దాడని తెలిపారు. ప్రస్తుతం స్థూపానికి కింది భాగం చుట్టూ..పగుళ్ల ఏర్పడి ఊగుతూ...ఎప్పుడు కింద పడిపోతుందో తెలియని పరిస్థితిలో ఉంది. బస్టాండ్ కావడంతో ప్రయాణికులకు, బాటసారులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. స్థూపానికి మరమ్మతులు చేసి, చుట్టూ కంచె ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని జిల్లా నాయకులు కోరుతున్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి


బయలు దేరిన పలువురు

నవతెలంగాణ-బోధన్

ఖమ్మంలో వరదలతో సర్వస్వం కోల్పోయిన వరద బాధితులకు మానవతాదృక్పథంతో ఆదుకోవాలని డీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. వరద బాధితులకు బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి తనవంతు సహాయంగా రైస్ మిల్లర్స్ సహకారంతో 100 క్వింటాళ్ల బియ్యం పంపిణీచేసే కార్యక్రమంలో గంగాశంకర్ పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో తాలూకా రైస్ మిలర్స్ సహకారంతో ఖమ్మం వరద బాధితుల సహాయార్థం 100 క్వింటాళ్ల బియ్యం పంపిణీకి చేయడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాల కారణంగా ఖమ్మం జిల్లాలో నిరాశ్రయులైన వారిని ఆదుకునేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శరత్ రెడ్డి, దాము, పాషామోహినోద్దిన్, సాంబిరెడ్డి, ఆదినారాయణ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ముత్యం ఆశయాల సాధనే నిజమైన నివాళి



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సాహిత పరిశోధనల్లో ఆణిముత్యం, చిరస్మరణీయుడు కామ్రేడ్ డాక్టర్ కె.ముత్యం, సంస్మరణ సభ నిజామాబాద్ నగరంలో వినాయక్ నగర్ లోని బస్వా గార్డెన్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. సంస్మరణ సభకు నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకటరామయ్య మాట్లడుతూ కామ్రేడ్ ముత్యం శ్రీకాకుళ ఉద్యమ సాహిత్యం, సర్వదేవభట్ల ,రామనాథం సుబ్బారావు ప్రాణిగ్రహి జీవిత చరిత్ర, చిందుల ఎల్లమ్మ తెలంగాణ శాస్త్రాలు పిండిప్రోలు లాంటి అనేక పుస్తకాలను భవిష్యత్ తరాల కోసం ప్రచూరించి అందించాడని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల అధ్యక్షులుగా గెలుపొందిన వ్యక్తి అని, ప్రజా సమస్యలపై అనేక ప్రజా పోరాటాలు చేసిన వ్యక్తి, మార్క్సిస్టు దృక్పథంతో అనేక పుస్తకాలు రచించారని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో ముత్యం కుమార్తె ప్రత్యూష జమిని, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మేనేజింగ్ ట్రస్టీ గొర్రెపాటి మాధవరావు, సిపిఐ ఎంఎల్ న్యూ కేంద్ర కమిటీ సభ్యులు జే వీ చలపతిరావు , మాజీ ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి , పొద్దు ఎడిటర్ బేస రాందాస్, న్యూ డెమోక్రసీ నాయకులుదాసు , వేల్పుర్ భూమయ్య, గౌతం కుమార్, పరుచూరి శ్రీధర్, నీలం సాయిబాబా, సూర్య శివాజీ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతుల పంపిణీ



ఆర్మూర్: మట్టి గణపతిని పంపిణీ చేస్తున్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో వినాయక చవితి పండగ సందర్భంగా మట్టి గణపతులను స్పాన్సర్ చేసిన తులసి పట్వారి, వినాయక్ లకు రోటరీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తూ భక్తులకు శనివారం అందజేశారు. పెర్కిట్‌లో గల బొర్ర గణపతి (సంకష్ట గణపతి) ఆలయంలో భక్తులకు మట్టి గణపతులను పంపిణీ చేశారు. జిరాయత్ నగర్ లో గల హనుమాన్ మందిరంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు రజనీష్ కిరాడ్ మాట్లాడుతూ భక్తులందరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించినట్లైతే పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో రోటరీ సెక్రెటరీ రాస ఆనంద్,కోశాధికారి శశిధర్, విద్య గోపికృష్ణ, స్పాన్సర్స్ తులసి పట్వార్,వినాయక్ లు,విద్యా ప్రవీణ్, ఖాందేశ్ సత్యం, వన్నెల్ దేవి రాము,ఆలయ కమిటి సభ్యులు విఠ్ఠోభ శేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ : వినాయక చవితి పండగను పురస్కరించుకుని కీర్తిశేషులు బ్రహ్మదండి చిన్నయ్య-మల్లుబాయిల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, ముప్కాల్ మాజీ ఉప సర్పంచ్ బ్రహ్మదండి సువర్ణ-లింగం దంపతులు శనివారం మండల కేంద్రంలో దాదాపు ఐదు వందల మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, బ్రహ్మదండి చిన్నయ్య శ్రీనివాస్ గౌడ్, దాసరి నర్సింగ్ దాస్, మాజిత్, సోన్ పెట్ సాగర్ గౌడ్, గోపీనాథ్, జక్కుల ప్రవీణ్, బి.సంతోష్, రవి పాల్గొన్నారు.

క్రిప్టో కరెన్సీ వలలో



- ఈజీమనీ కోసం లక్షల్లో పెట్టుబడులు
- మోసపోతున్న ప్రజలు

నవతెలంగాణ-ఆర్మూర్

కష్టం లేకుండా డబ్బులు సంపాదించాలన్న దురాశతో కొంతమంది ముఠాగా ఏర్పడి మధ్యతరగతి ప్రజలను బురడీలు కొట్టిస్తున్న సంఘటనలు ప్రతిరోజు ఎక్కడో ఒకచోట చోటు చేసుకుంటున్నాయి. ఆన్లైన్ కాయిన్ వ్యాపారం పేరుతో మోసం చేసిన పట్టణ ఎక్సైజ్ ఎస్సై గంగాధర్ అరెస్టు కావడం తీవ్ర సంచలనం రేపింది. నిర్మల్ జిల్లా పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేయగా ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఏఆర్ కానిస్టేబుళ్లతోపాటు ఎక్సైజ్ ఎస్సై ఉండడంపై ప్రజలు విస్మయానికి గురయ్యారు. పట్టణ ఎక్సైజ్ ప్రొహిబిషనరీ కార్యాలయంలో రెండు సంవత్సరాల క్రితం విధుల్లో చేరారు. ---ఈయనకు 2005లో ఎంపీడీవోగా పోస్టు రాగా ఎక్సైజ్ ఎస్సైగా విధుల్లో చేరారు. సుప్రీంకోర్టు తీర్పుతో డిపిఓగా విధులు నిర్వహించి, ఎక్సైజ్ ఎస్సైగా పనుల్లో చేరారు. మరో ఆరు నెలల్లో ప్రమోషన్ ఉండగా అరెస్టు కావడంతో ఉమ్మడి జిల్లాలోని పోలీస్ అధికారులు సైతం అవ్వకయ్యారు.

గొలుసు కట్టు వ్యాపారంగా...

సులభంగా డబ్బులు సంపాదించాలనే అత్యాశ క్రిప్టో కరెన్సీ ముసుగులో సాగుతున్న ఆన్లైన్ వ్యాపారం వైపు నడిపిస్తుంది. ఈ పద్ధతిలో పెట్టిన పెట్టుబడి రోజులు, నెలలు వ్యవధిలోనే రెండింతలు, పదింతలు అవుతుందంటూ ఒకరినొకరు ప్రచారం చేసుకుంటూ లక్షల్లో పెట్టుబడిగా పెడుతున్నారు. పెట్టుబడి లేదు.. ఉద్యోగం కాదు.. వ్యాపారం కాదు.. మీరు ఎంతమందిని జాయిన్ చేస్తే మీకు అంత లాభాలు వస్తాయని భారీ ఆశలు చూపించి మభ్యపెట్టి ఈ వ్యాపారంలో దించుతున్నారు. ఈ వ్యాపారంలో ముందుగా జాయిన్ అయిన వారికి మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా రూపొందించి ఆ తర్వాత మొదటిగా ఒకరిని జాయిన్ చేయాలని ఇంకొకరితో ఒత్తిడి తీసుకువచ్చి.... గొలుసుకట్టు విధానంతో మోసాలకు తెరలేపుతున్నారు.. దీంతో అనేకమంది ఇలాంటి వ్యాపారంలో పెట్టుబడులు పెట్టి కుటుంబాలను రోడ్డుపాలు చేసుకున్న వారు సైతం ఉన్నారు..

క్రిప్టో మోజా.. మజాకా...

భారత దేశంలో క్రిప్టో కరెన్సీకి చట్టబద్ధత లేదంటూ కేంద్ర ప్రభుత్వం అనేకసార్లు ప్రకటనలు చేసింది. అయినా ఈజీమని కోసం ఆకర్షితులవుతున్న వ్యాపారస్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, యువకులు క్రిప్టో కరెన్సీలో లక్షలు కోట్లల్లో పెట్టుబడి పెడుతుండడం చర్చనీయమైంది. బిట్ కాయిన్ లాంటి డిజిటల్ కరెన్సీలు మోసపూరిత ఎత్తుగడలే అంటూ, ఇటువంటి కరెన్సీలో ఎవ్వరు పెట్టుబడులు పెట్టవద్దని కేంద్ర ప్రభుత్వం పదేపదే హెచ్చరిస్తున్నప్పటికీ ఈ వ్యాపారంపై ఎలాంటి ఆంక్షలు విధించలేదు.. దీంతో ఈజీ మనీ పై ఆశ పెంచుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్న, పెట్టుబడిదారులు సైతం రోజురోజుకు పెరిగిపోతున్నారు.

ఉమ్మడి జిల్లాలోని...

గతంలో ఆదాయపు పన్ను (ఐటి విభాగం) బిట్‌కాయిన్‌లో పెట్టుబడులు పెట్టిన వారికి నోటీసులు సైతం జారీ చేశారు. చాప కింద నీరులా విస్తరిస్తున్న ఈ ఆన్లైన్ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టినవారు ఒక్కొక్కరుగా బయటకు వచ్చి తాము చేతులు కాల్చుకున్నట్లు నిర్ధారించుకున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఉమ్మడి జిల్లాల్లోని కొందరు కోట్లల్లో పెట్టుబడిగా పెట్టినట్లు తెలుస్తోంది. ప్రతిరోజు లక్షల్లో ఆన్లైన్ పద్ధతిలో పెట్టుబడిగా పెడుతున్నట్లు కొందరు పెట్టుబడిదారులు సైతం బహిరంగంగానే చెప్పుకుంటున్నారు.

డివిజన్ పరిధిలో..

జిల్లాలోని డివిజన్ పరిధికి చెందిన ఒక పెట్టుబడిదారుడు రెండు సంవత్సరాల క్రితం 15 లక్షలకు పైగా ఇన్వెస్ట్ చేయగా లక్ష, రెండు లక్షల పెట్టుబడి పెట్టిన వారు సైతం వందల సంఖ్యలో ఉన్నారు. డివిజన్ పరిధిలోని అనేక గ్రామాలకు చెందిన వారు క్రిప్టో మోజులో పడి మోసపోయారు. డబ్బులపై ఆశతో ఈ ఊబిలో కూరుకుపోయిన వారు ఎందరో ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విద్యావేత్తలు కోరుతున్నారు. కాగా వరంగల్ ఎక్సైజ్ శాఖ నోడల్ డిప్యూటీ కమిషనర్ అంజన్న ఆదేశానుసారం బిట్ కాయిన్ కేసులో అరెస్ట్ అయిన ఎక్సైజ్ ఎస్సై గంగాధర్ సస్పెన్షన్ అయినట్లు సీఐ స్టీవెన్ సన్ శుక్రవారం తెలిపారు.